
# స్వర్ణగిరి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు



**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**

భువనగిరి రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని స్వర్ణ గిరి దేవాలయాన్ని శుక్రవారం హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారిని మేళ తాళ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 14, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## యాదగిరీషుడిని సేవలో హర్యానా గవర్నర్

# బండారు దత్తాత్రేయ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి పరిచి గ్రామగ్రామాన దేవస్థానం తరుపున ధర్మజాగరణ కార్యక్రమాలు మొదలు పెట్టాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకస్వాములు గవర్నర్‌కు పూర్ణకుంభం అందజేసి, తలకు వరివట్టం కట్టి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ సాదర స్వాగతం పలికారు.



- యాదాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మజాగరణ కార్యక్రమాలు మొదలుపెట్టాలి
- ప్రజల్లో ధార్మిక భావాజాలాలు పెరిగితేనే అనైతికత తగ్గుతుంది
- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ




2 లో


# మాఫీ మాయ




2లో...


భువనగిరి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకానికి శ్రీకారం చుడితే నేటికి యాదాద్రి భువనగిరి జిల్లాలో జాబితాలకే పరిమితమయ్యాయి. గత మూడు పర్యాయాలుగా ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు సకాలంలో రైతుల ఖాతాలో నిధులు జమకు నోచుకుంటే అందుకు భిన్నంగా నాలుగవ విడత నిధుల సర్దుబాటు ప్రక్రియ కొనసాగుతుంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు పండుగను పురస్కరించుకుని నాలుగవ విడత రుణమాఫీ నిధుల విడుదలకు పచ్చజెండా ఊపింది.

- నేటికి జమ కాని నిధులు
- జాబితాలకు పరిమితమైన లబ్ధిదారులు
- సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న లబ్ధిదారుల జాబితాలు
- అధికారిక పోర్టల్‌లో మాయమైన లబ్ధిదారుల వివరాలు
- కంగ్గు తింటున్న అధికారులు

## విద్య హక్కు చట్టం


# అమలుకు చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వము మరో అడుగు ముందుకేసి ప్రతి పాఠశాలలో నోటీసు బోర్డుపై ఉపాధ్యాయుడు ఫోటో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు నిబంధనల అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాలల్లో నోటీసు బోర్డులపై ఉపాధ్యాయుల ఫోటోలతో పాటు విద్యా అర్హతలకు సంబంధించి వివరాలను కూడా నోటీసు బోర్డుపై ఉంచాలి. విద్య హక్కు చట్టం అమల్లో భాగంగా ప్రభుత్వము ఈ నిర్ణయం తీసుకుందని పలు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

- నోటీసు బోర్డుపై ఉపాధ్యాయుడి ఫోటో ప్రదర్శించాలి
- జవాబుదారితనం పెంచేందుకే నిర్ణయం
- నిబంధనలు అమలుకు అధికారుల చర్యలు


2 లో..



- ఇందుకుగాను నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## వర్మి కంపోస్టు తయారీకి కృషి చేయాలి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 13: నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లిలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.


2 లో..





# యాదగిరీషుడిని సేవలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

మొదటి పేజీ తరువాయి..

ముందుకు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని గవర్నర్‌కు వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని ముఖ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి ప్రసాదం, మెమెంటోను బహూకరించారు. అనంతరం గవర్నర్ దత్తాత్రేయ పాత్రికేయులతో మాట్లాడుతూ ... యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దేవస్థానం ఖ్యాతి దేశానికి గుర్తింపు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాలను పవిత్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి పెరుగడం సంతోషకరం అన్నారు. ప్రజల్లో ధార్మిక భావాజాలాలు, నైతిక విలువలు, నీతినిజాయతీ ఇలాంటివి పెరిగితే దేశం మొత్తం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. డ్రగ్గ్ మాఫియా నుంచి యువతను కాపాడాలని, ఇటీవల మహిళలపై జరిగే అత్యాచారాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని, ఒకవక్క చట్టం, ఒకపక్క ప్రభుత్వం ఉన్నాయి కానీ, ప్రజల్లో ధార్మిక సాంప్రదాయాలపై వివరించి నైతిక సంపద పెంచాలని అన్నారు. అది లేకుంట సమాజ పతనానికి దారి తీస్తుందని ఉద్ఘాటించారు. యాదగిరిగుట్ట దేవస్థానం తరుపున ధర్మజాగరణ కార్యక్రమాన్ని గ్రామగ్రామ మొదలు పెట్టడానికి కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు.





# విద్య హక్కు చట్టం అమలుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి..

ఉపాధ్యాయుడి పేరు, విద్యా అర్హతలు, బోధన అనుభవం, నోటీసు బోర్డులలో ప్రదర్శించాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ విధానము అమలు జరుగుతుండడంతో పరిశీలించిన ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంలో సైతం అమలు చేసేందుకు నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి నిబంధనలను ఉత్తర్వుల్లో పేర్కొంది. ఒకరికి బదులుగా మరొకరు పని చేయకుండా సమర్థవంతంగా ప్రభుత్వ పాఠశాలలను నడిపేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉపాధ్యాయులు భావిస్తున్నారు. గతంలో పలు అవకతవకలు చోటు చేసుకున్న నేపథ్యంలో పొరపాట్లు జరగకుండా నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఒక ఉపాధ్యాయుడు తన స్థానంలో ప్రైవేటు వ్యక్తిని నియమించి మేనేజ్ చేసుకుంటున్నాడని వస్తున్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రభుత్వము ఉపాధ్యాయుల ఫోటోలు పాఠశాలల్లో ప్రదర్శించాలని నిర్ణయించింది. మారుమూల గ్రామాలలో ఉన్న పాఠశాలలో ఈ విధమైన పరిస్థితులు చోటు చేసుకోకుండా ఉండేందుకే ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రులు, విద్యార్థులకు కూడా ఎవరు ఉపాధ్యాయుడు అనేది తెలియాల్సి ఉంది. ఈ క్రమంలోనే ప్రభుత్వము పకడ్బందీగా పాఠశాలల నిర్వహణకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు కూడా జారీ చేసినట్లు సమాచారం. నోటీసు బోర్డులపై ఉపాధ్యాయుల పేర్లతో పాటు విద్యార్హతలకు సంబంధించి వివరాలను ఉంచాలని ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు 571, స్కూల్ అసిస్టెంట్లు 5316, ఎస్జీటీలు 7527, లాంగ్వేజ్ పండిట్లు 853, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు 492, క్రాఫ్ట్ ఉపాధ్యాయులు 127, డ్రాయింగ్ ఉపాధ్యాయులు 45 మంది, మ్యూజిక్ ఉపాధ్యాయులు ఏడుగురు, కుట్టు ఉపాధ్యాయులు ఐదుగురు ఉన్నారు. వీరంతా సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పనిచేస్తున్నారు. అందరూ తమ ఫోటోలను ఆయా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నోటీసు బోర్డులపై ఫోటోలు తదితర వివరాలను ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ విధానంపై పలువురు విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ మాత్రం అమలు చేసి తీరాల్సిందేనని అంటుంది. విద్యాశాఖ ఉన్నత అధికారులు మాత్రం ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల పాఠశాలలో ఈ విధానాన్ని అమలు చేసేలా ఆదేశాలు ఇచ్చినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఫోటోల సేకరణ జరుగుతుంది. వివరాల పక్కనే ఫోటోలు ఏర్పాటు చేస్తారు. సూర్యాపేట జిల్లాలో 680 ప్రాథమిక పాఠశాలలు, 78 ప్రాథమిక ఉన్నత, 182 ఉన్నత, 9 ఆదర్శ పాఠశాలలు, 18 కేజీబీవీలు ఉన్నాయి. వీటితోపాటు గురుకుల పాఠశాల లు కూడా ఉన్నాయి. ఎక్కువ శాతం మంది ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు ఈ విధానాన్ని అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. అసలు ఉపాధ్యాయుడు నిత్యము విధులకు హాజరయ్యే అవకాశాలు ఉంటాయి. ఒకరికి బదులు మరొకరు విధులకు రాకుండా అడ్డుకట్ట వేయవచ్చు.

## వర్మి కంపోస్టు తయారీకి కృషి చేయాలి





మొదటి పేజీ తరువాయి..

డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారుపై దృష్టి సారించాలని చెప్పారు. డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోజ్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సైతం తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు

# మాఫీ మాయ

మొదటి పేజీ తరువాయి..

ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 11,690 మంది రైతులకు 111.65 కోట్ల నిధులను విడుదల చేయడంతో పాటు అందుకు అర్హులైన రైతుల జాబితాలను విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన రైతుల వివరాల జాబితాలు గత 13 రోజులుగా సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నా నేటికి ఏ ఒక్క రైతు ఖాతాలో రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండా పోయింది. నిత్యం రుణమాఫీ జాబితాలో చోటు లభించిన రైతులందరూ బ్యాంకులకు వెళ్ళి తమ ఖాతాల్లో జమ అయిన నిధులను విత్‌డ్రా చేసుకోవడానికి చెప్పులు అరిగేలా తిరుగుతున్న ప్రయోజనం లేకుండా పోయింది. గత మూడు విడుతలుగా జిల్లాలో రూ.69,292 మంది రైతులకు సుమారుగా 557కోట్లు రుణమాఫీ నిధుల కింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రెండు వారాలు గడిచిపోతున్నా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన నాలుగవ విడత రుణమాఫీ నిధులు జిల్లాలో ఏ రైతు ఖాతాలో జమకు నోచుకోకపోవడంతో పలువురు రైతులు బ్యాంకర్లను సంప్రదిస్తే నిధులు రాలేదంటే సరైన సమాధానం చెప్పకుండనే దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే రుణమాఫీ పథకాన్ని అమలు చేసే వెబ్‌సైట్ పోర్టల్‌లో 4వ విడత ప్రభుత్వం విడుదల చేసిన రైతుల జాబితాల పేర్లు కనిపించకుండా పోవడంతో అందుకు సంబంధించిన అధికారులు సైతం కొంత గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవంగా గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న రుణమాఫీ లబ్ధిదారుల వివరాలు వాస్తవమైనవా ..? లేక నకిలీవా ..? తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే సాంకేతిక సమస్యల కారణంగా మొదటి విడతలో లబ్ధి పొందాల్సిన రైతు కుటుంబాలు నాలుగవ విడతలో మంజూరైన జాబితాలో చోటు దక్కక పోవడంతో అనేకమంది రైతులు తమ గోసను ఎవరికి చెప్పుకోవాలో ఎటు పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాలుగవ విడత మంజూరైన రుణమాఫీ నిధులతో పాటు అందుకు సంబంధించిన అర్హులైన రైతుల వివరాలను ఏ బ్యాంకులో నుంచి అయితే రుణాలు పొందారో సదరు బ్యాంకు పరిసరాల్లో వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి తోడు మాఫీ నిధులను సైతం సకాలంలో రైతుల ఖాతాలో జమ చేసి రైతుల గందరగోళానికి తెర దించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## క్రీడాకారులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**డిండి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ వెల్లడించారు. డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా,ప్రజా పాలనా విజయోత్సవంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో ముఖ్య అతిథులుగా హాజరై, సిఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గతం మాదిరి కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలుమార్గాలు అన్వేషిస్తుందని తెలిపారు. అద్భుత స్పందన క్రీడాకారుల నుండి ఆటలల్లో ఊహించిన దాని కంటే ఎక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. గెలిచిన వారు గెలుపును నిలుపుకోవాలని, ఓడిన వారు గెలుపు కోసం పోరాడాలన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, నాగార్జున రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్, సీపీఐ నాయకులు బొడ్డుపల్లి వెంకట రమణ, శైలేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి, వావిళ్ళ సలయ్య, పోల వెంకటేష్ , వెంకటేష్ , పోలం లక్ష్మణ్, ఎంపిడిఒ వెంకన్న, తహసీల్దార్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ్య నాయక్, లక్పాతి నాయక్, లోఖ్య నాయక్,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నెల,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, వేణు, ఖయ్యుమ్,గోపాల్ నాయక్,ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల,పీటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# మెప్మా ఆర్పిల కనీస వేతనం 18,000 అందజేయాలి

నందికొండ రిసోర్స్ పర్సన్స్...

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 13** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో శుక్రవారం నాడు పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్ ముందస్తుగా అరెస్టు చేసిన నాగార్జునసాగర్ పోలీసులు. శుక్రవారం నాడు హైదరాబాదులో నిర్వహిస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ల సమ్మె కారణంగా ముందస్తుగా నాగార్జున సాగర్ నందికొండ మునిసిపాలిటీ రిసోర్స్ పర్సన్ ను అరెస్టు చేయడం జరిగింది. అనంతరం రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పి) మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి జీతాలు అందడం లేదని , చాలి చాలని జీతాలతో బతుకుతున్నామని రిసోర్స్ పర్సన్ కనీస వేతనం 18,000 చేయాలని,ఉద్యోగ బీమా,ఆరోగ్య బీమా ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా పనిచేస్తున్న మాకు మాత్రం జీతాలు పెంచడం లేదని ఎలక్షన్ సర్వే , కుటుంబ సమగ్ర సర్వే , ప్రజా పాలన,స్వచ్ఛభారత్ లాంటి రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల వివిధ పథకాలలో ఇతర ఉద్యోగస్తుల తో పాటు మేము కూడా పనిచేస్తున్న మాకు మాత్రం చాలి చాలని జీతాలు అందజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గత ప్రభుత్వం 2000 రూపాయలు పెంచి మొత్తం నెలకు 6000 రూపాయలు అందిస్తున్నారని, బి.ఆర్. ఎస్ ప్రభుత్వం మెప్మా ఆర్పిలకు గౌరవ



వేతనం ఇవ్వడంలో విఫలమైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాకు జీతాలు పెంచి మా బ్రతుకులు మార్చాలని ఆశిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై సంపత్ గౌడ్ , మెప్మా ఆర్పిలు అనంత లక్ష్మి ,వరలక్ష్మి , రేణుక , రమణమ్మ , సింధు , లావణ్య , విశాలాక్షి , నాగమణి , హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి సెంటర్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో లోనే మంజూరు



*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 13:*

మండలానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మంజూరు చేశామని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సూర్య భాష్య నాయక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తామే మంజూరు చేయించాం అని చెప్పడం రాజకీయ అవివేకం అన్నారు 2016 సంవత్సరంలోనే నూతనంగా మండలాన్ని ఏర్పాటు చేశామని అన్నారు ప్రజలకు పాలన చేరువఅవ్వాలి అనే ఉద్దేశంతో నూతన మండల ఏర్పాటు చేసి ప్రజల కు పాలన చేరువయ్యేలా చేశామన్నారు సెప్టెంబర్ 22 2023 సంవత్సరంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేశామన్నారు కానీ స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు ఏమి తెలవకుండా తామే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించామని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా నిధులు మంజూరు చేయాల్సిందే నూతనంగా మంజూరైన జీవో ఆధారంగా స్పష్టంగా 2023 సెప్టెంబర్ 22 నాడు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఉన్నది ఇది తెలవక కాంగ్రెస్ నాయకులు తామే మంజూరు చేపించామని చెప్పడం రాజకీయ అవివేకం అని అన్నారు సెప్టెంబర్ నెలలో ఎన్నికలు లేవని అన్నారు అప్పటికి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కానీ కాంగ్రెస్ నాయకులు తాము పాదయాత్రలో గిరిజనులకు అందుబాటులో ఉండేటట్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నమాట ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పడం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం కాలం గడుస్తున్న నేటి వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఒకటైన సరిగా అమలు చేశారని ఎదవ చేశారు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు అమలు చేయాలని రెండు లక్షల రుణమాఫీ ఏ ఒక్క రైతుకు సక్రమంగా మాపి కాలేదని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్లూరి శ్రీనివాసరెడ్డి మాజీ మండలాధ్యక్షుడు రమణ రాజు మాజీ ఎంపీపీ సలహాదారుడు అల్లి పెద్దిరాజు నాయకులు వెంకటరెడ్డి రంగా సాయి. ముత్తయ్య, బాలునాయక్, కోటియా,శంకర్ నాయక్, బుజ్జి, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*తిరుమలగిరి(సాగర్) ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. పలు మండలాలకు చెందిన (36) మంది లబ్ధిదారులకు 9,73,000 / లక్షల రూపాయల విలువగల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కెవి రామారావు, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి అంగోతు సూర్య భాషా నాయక్, అనుముల మాజీ ఎంపీపీ సలహాదారుడు అల్లి పెద్దిరాజు, మాజీ మండల తీళిళీ పార్టీ అధ్యక్షుడు బివి రమణ రాజు,మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,బి ఆర్ ఎస్ మండల నాయకులు నాసర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్లు కోటియా నాయక్,కృష్ణ రెడ్డి, పోలేపల్లి అంజయ్య,ముత్తయ్య,శంకర్, బిచ్చ నాయక్, మాజీ సర్పంచ్ రంగ సాయి, మాజీ ఎంపిటీసీ కుర్ర దేవు నాయక్,అంజి యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్ బాలు నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు కాకునూరి వెంకన్న, కాసిం,మధు,చెక్కుల లబ్ధిదారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఉత్సవాలను చేయడం ఆపాలి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 13:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏట రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి మాట తప్పిందని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు. శుక్రవారం హాలియాలో నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఏట రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది కానీ ఇప్పటివరకు పదివేల లోపు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. గత నోటిఫికేషన్ భర్తీ చేసింది, జాబ్ క్యాలెండర్ ప్రకటించింది కానీ దాని ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగడం లేదన్నారు కావున ప్రభుత్వం ఉత్సవాలని జరపడం ఆపి ఉద్యోగాలను భర్తీ చేయడం పై దృష్టి పెట్టాలన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు మూరుగుండ్ల ప్రశాంత్ , ప్రణవునాద్, సుదర్శన్ ,హరీష్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 13:*



విద్యుత్ షాక్ తో యువ రైతు నిమ్మల ప్రభాకర్ రెడ్డి (23) మృతి చెందిన సంఘటన అనుముల మండలం రామడుగు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నిమ్మల ప్రభాకర్ రెడ్డి తన తండ్రి శ్రీనివాస్ రెడ్డితో వ్యవసాయ పొలానికి వెళ్లి అక్కడ లైన్ కింద ఉన్న చెట్లను తొలగించే క్రమంలో ప్రమాదవ శాత్తు చెట్టుకు విద్యుత్ సరఫరా కావడంతో నీళ్లలో నిలబడి ఉన్న ప్రభాకర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ లైన్ 11 కె.వి. కావడంతో ప్రమాదం సంబంధించింది. మృతుడు ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి రెండో కుమారుడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికి అంది వచ్చిన కుమారుడు వారి కళ్ళముందే మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు బోరును విలపిస్తున్నారు. మృతుని తండ్రి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైస్ మిల్లులో ప్రమాదం

ఇరువురికి గాయాలు

*నేరేడుచర్ల డిసెంబర్ 13. ప్రభాతవార్త*



నేరేడుచర మున్సిపాలిటీ పరిధిలో జాన్ పహాడ్ రోడ్డులో ని ఓ ఫార్ బాయిల్డ్ మిల్లులో వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పురవ్వలు పడి ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం ఫార్ బాయిల్డ్ మిల్లు లీజుకు తీసుకున్న గుత్తేదారు మరమ్మత్తు పనులు చేయిస్తుండగా గోపీచంద్, నాగుల్ మీరా లపై వెల్డింగ్ నిప్పు రవ్వలు మీద పడి చేతులకు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన ఇరువురిని చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించగా మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు

# కొత్త ఫుడ్ మెనూ ప్రారంభం

**పెద్దవూర, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో సహపంక్తి భోజనాలు, ఉపాధ్యాయులు -తల్లిదండ్రులు సమ్మేళనం శనివారం నిర్వహించ బడునని ప్రిన్సిపాల్ మంగ్తా భూక్యా ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఫుడ్ మెనూ ప్రారంభ కార్యక్రమం 11గంటల నుండి 2గంటల వకు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అందరూ తప్పనిసరిగా 10గంటల వరకు కాలేజీకి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తల్లిదండ్రులు హాజరు కావాలని కోరారు.


VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, Thangallapally Uday Kumar** S/o Thangallapally Satyanarayana R/o 17-201, Darga Majeed, Mandal Devarakonda, Devarakonda, Nalgonda, Telangana–508248, declare that name of my father has been wrongly written as Thangellapally Satyanarayana in my PAN card and name of mine has been wrongly written as Thangellapally Uday Kumar in my Education documents and PAN card. The actual name of mine and my father's actual name is **Thangallapally Uday Kumar and Thangallapally Satyanarayana.**

(Ro.No.34588)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# సింగిల్ విండో కార్యాలయం ముందు నిరసన

<u>*నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త.*</u>

ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తానని లంచంగా కొంత మొత్తంలో తీసుకొని ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించకుండా సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబెల్లి సీఈఓ ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపిస్తూ సొసైటీ భవనం ముందు తల్లి కుమారులు నిరసనకు దిగిన సంఘటన నడిగూడెం మండలం తెల్లబల్లి సహకార సంఘం ఎదుట చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం సింగారం కు చెందిన బుర్ర పుల్లయ్య తెల్లబల్లి సొసైటీలో సభ్యుడిగా ఉన్నాడు. కాగా పుల్లయ్య కరెంట్ షాక్ తో గురై చనిపోవడంతో పుల్లయ్యకు డబ్బులు వస్తాయని తెలబ ల్లి సీఈవో ప్రభాకర్ రావు పై అధికారులకు డబ్బులు ఇస్తే భీమా మంజూరు అవు తుందని చెప్పి కొంత మొత్తంలో లంచంగా తీసుకున్నాడు అంతేకాక పుల్లయ్య చిన్న కుమారుడి వద్ద కూడా కొంత మొత్తంలోలంచం తీసుకున్నట్లు బాధితులు వాపోయారు డబ్బులు తీసుకొని ఏళ్లు గడుస్తున్నా ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సీఈఓ ను సంప్రదిస్తే మీ తండ్రిపై రుణం ఉందని అది కట్టాలని మోసపూరిత మాటలు చెబుతున్నట్లు వాపోయారు. డబ్బులు తీసుకుని ఏళ్లు గడుస్తున్నా భీమా డబ్బులు ఇప్పించకపోవడంతో గత్యంతరం



లేక సొసైటీ భవనం ముందు తన తల్లితో కలిసి నిరసనకు దిగినట్లు చెప్పారు ఇప్పటికైనా పై అధికారులు విచారణ జరిపి సీఈఓ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని త ల్లి కుమారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా డిసిఓ కీ ఫిర్యాదు చేసిన ఫలితం లేదని అన్నారు. తాను లంచం తీసుకోలేదని లోను పైకాన్ని చెల్లించాలని కోరినట్లు సీఈవో ప్రభాకర్ రావు తెలిపారు. లోన్ పైకం చెల్లించి మిగిలినవి తీసుకోమని చెప్పినట్లు తాను ఎలాంటి లంచాలను ఆశించలేదన్నారు.

## ఎత్తిపోతల పథకాల సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**మేదరమెట్ల వెంకటేశ్వరరావు లిఫ్ట్ చైర్మన్**



**మునగాల డిసెంబర్ 13 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ ఎడమకాలపై గల ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జయభారత్ లి ఫ్ట్ ఇరిగేషన్ కొక్కిరేణి ఎల్ 30 31 మొదటి స్టేజి వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ రైతుల సమావేశం ఎర్రం వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్మెన్ లను యధావిధిగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వీర్ని స్కీములోకి తీసుకోవాలని వారు అన్నారు సాలి చాలని వేతనాలతో వేట్టి చాకిరి చేస్తూనా వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని వారు అన్నారు. .ప్రభుత్వం వారిని గుర్తించకుంటే వారి కుటుంబాలు బజార్ పాలు అవుతాయని వారిని ప్రభుత్వం యధావిధిగా కొనసాగిస్తూ కనీస వేతనాన్ని అమలు చేయాలని ,వారికి ఎల్లవేళలా రైతులు అండగా ఉంటారని వారు వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు అన్నారు లిఫ్టుల ద్వారా చివర భూముల రైతాంగానికి నీళ్లు అందించాలంటే కాలువలు షట్టర్లు శిథిలా వ్యవస్థలో ఉండి చివరి భూముల రైతాంగానికి నీళ్లు వెళ్ళలేని పరిస్థితి వచ్చిందని వెంటనే వాటిని మరమ్మత్తులు చేపట్టాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ లిఫ్ట్ చైర్మన్ పోటు లక్ష్మయ్య రైతులు పోటు వెంకటరామయ్య పోటు అశోక్ కుమార్ రావులపెంట వెంకన్న తాళ్లూరి సూర్యం శణగాని సాంబయ్య ధరావత్ రవి వల్లపుదాసు రాజు రేఖ లింగయ్య ఎన్ చినరాములు ఎల్లావుల సైదులు ప్రసాదు నారాయణ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## సర్వే సమగ్రవంతంగా చేయాలి ప్రత్యేక అధికారి శిరీష

<u>*మునగాల డిసెంబర్ 13 ప్రభాతవార్త*</u>

ప్రభుత్వ సర్వేను సమగ్రవంతంగా చేయాలని డిప్యూటీ సీఈవో మునగాల మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యారంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల కు అవగాహన సదస్సు ను మునగాల రైతు వేదిక లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విచారణ అధికారులు విచారణ ప్రారంభించినందున గ్రామస్థాయిలో గల కమిటీ సభ్యులు సర్వేకు సహకరించాలని కోరినారు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు అనాథలకు ట్రాన్స్ జెండర్ లకు గతంలో అగ్నిప్రమాదం వల్ల గాని ఏ ఇతర కారణాల వల్ల గాని నివాస గృహాలు కూలిపోయిన వారిని గుర్తించాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును విచారణ జరపాలని కోరినారు. ఎక్కడ కూడా తప్పులకు తావు లేకుండా సర్వే



చేయాలని తెలిపినారు ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 7 అనుగుణంగా విచారణలు చేయాలని తెలిపారు. ఇట్టి సర్వేను ఈ నెల 25 వ తేదీ వరకు పూర్తి చేయాలని తెలిపినారు .ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వలిగొండ. ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ లీశివీ దారా శ్రీనివాస్, అగ్రికల్చర్ ఆఫీసర్ బుంగ. రాజు, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ పంపిణీ

<u>*మునగాల డిసెంబర్ 13 ప్రభాతవార్త*</u>

మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన మునుకుంట్ల రమణ కి ముఖ్యమంత్రి సహాయనిధి రూ 60000 చెక్ ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడంలో ముందుం టుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మట్టయ్య, జిల్లేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న సర్వే

<u>*నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త.*</u>



మండలంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికకు సర్వే కొన సాగుతుంది. మండల స్థాయిలో అధికారులు సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మండలంలో ఇందిరమ్మ గృహాల గాను 588 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను తెలుసుకుంటున్నారు. అర్హులను గుర్తించేలా చర్యలు తీసుకొని వివరాలను యాప్ లో నమోదు చేస్తున్నారు. ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అధికారులు సర్వేను పరిశీలిస్తూ సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి సర్వే పూర్తి చేసేలా కృషి చేస్తున్నారు.




## సర్వేకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహకరించాలి

<u>*నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాత వార్త.*</u>



ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహ కరించాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ కోరారు. నడిగూడెం మండలం లోని గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మండల పరిషత్ కార్యా లయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల గుర్తింపుకు సర్వే కొనసాగు తున్నందున కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి నివేదికలు ప్రభుత్వానికి పంప నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు హేమలత, ఎంపీఓ విజయలక్ష్మి, ఏపిఎం రామలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుబూత్కూరి వెంకట్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి విఎన్ఆర్ డైరీ వితరణ



**కోదాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త. :** మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 66 రోజులపాటు ప్రతి సంవత్సరము అన్నదాన కార్యక్రమం నిర్వహించడం, ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రతిరోజు నకిరేకల్ కు చెందిన వి ఎన్ఆర్ డైరీ మిల్క్ ప్రొడక్ట్స్ వారు రోజు 60 కేజీల పెరుగును అందిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో విఎన్ఆర్ సంస్థ వారు ఈ మేరకు పెరుగును అందజేసినట్లు వారు తెలిపారు దేవాలయంలో ప్రతిరోజు జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలకు దాతలు విరాళాల నందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రేపాల ప్రసాద్ రావు ఉపాధ్యక్షులు దంతాల నాగయ్య కొక్కు లక్ష్మీనారాయణ బొలిశెట్టి కృష్ణయ్య వెంకటేశ్వరావు ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి సహాయ కార్యదర్శి కేతిరెడ్డి అమృత రెడ్డి కోశాధికారి కోట రామ్ నరసింహా రావు సురబి నర్సయ్య డైరెక్టర్లు గురు స్వాములు , విఎన్ఆర్ డైరీ ఎండి మారెళ్ళ విజయ నర్సింహారెడ్డి గారు విఎన్ఆర్ డైరీ బిఎం చెన్నూరి సతీష్ గారు ప్లాంట్ మేనేజర్లు సతీష్ గారు మధుగారు రామంజి గౌడ్ అజితదేవి గారు శ్రీనివాస్ రామకృష్ణ బ్రహ్మం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ్ దంపతులకు మండల ప్రజలు రుణపడి ఉంటారు

**అనంతగిరి మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు**

**అనంతగిరి డిసెంబర్ 13 ప్రభాత వార్త:** రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు మండల ప్రజలు రుణపడి ఉంటారని అనంతగిరి మండల కేంద్రం మాజి సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర రావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.అనంతగిరి నూతన మండలంగా ఏర్పాటు జరిగిన నాటునుండి అంబులెన్స్ లేక అత్యవసర పరిస్థితుల్లో అనేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అత్యవసర సందర్భంగా అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు సైతం వదిలేసిన సందర్భాలు ఉన్నాయని ఆయన అన్నారు.ప్రజల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చేత మండలానికి నూతన అంబులైన్స్ ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ్ దంపతులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.ఏడాది పాలనలోనే మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఉత్తమ్ దంపతులకు తగ్గుతుందన్నారు.

## అరెగంటి వారి రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

పెద్దవూర, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని అరెగంటి వారి ఇంటి వద్ద జరుగుతున్న రిసెప్షన్‌కు శుక్రవారం హాజరై అరెగంటి వినోద్ – జ్ఞానేశ్వరి వధూవరులను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మిట్టపల్లి శ్రీనివాస్, అరెగంటి రమేష్, మేకల అనిల్, ఉదయ్, కోటి సుబ్బారెడ్డి, రవీందర్ రెడ్డి, మహేష్, ఉడుత శ్రీధర్ రెడ్డి, షేక్ అబ్బాస్, ఆనంద్, నగేష్, ఈద సైదులు, పులి సాయిలు, పోలోజు రమేష్ చారి, గజ్జల శివానదరెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, పెద్దవూర యూత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి


పెద్దవూర, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని అరెగంటి వారి ఇంటి వద్ద జరుగుతున్న రిసెప్షన్‌కు శుక్రవారం హాజరై అరెగంటి వినోద్ – జ్ఞానేశ్వరీ వధూవరులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిడమనూర్ మాజీ మార్కెట్ చైర్మన్ కేవీ రామారావు, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, అరెగంటి రమేష్, ఉదయ్ కుమార్, కోటి, సుబ్బారెడ్డి, రవీందర్ రెడ్డి, మహేష్, సైదులు, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, శ్రీను, వినోద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం, డిసెంబర్ 13, (ప్రభాతవార్త).



మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల1 లో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ హోదాలలో విధులను చక్కగా నిర్వహించారు. ఎంఈఓ గా హర్ష ప్రధానోపాధ్యాయుడిగా హరిప్రియ తోపాటు పలువురు విద్యార్థులు వివిధ సబ్జెక్టుల టీచర్లకు చక్కగా వ్యవ హరించారు. ముగింపు సమావేశంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్ ప్రవీణ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. స్వపరిపాలన దినోత్సవంతో విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఇబ్బందులు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీరా సాహెబ్, ఓంకార్, నరసయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు సర్వే

మునగాల డిసెంబర్ 13 ప్రభాతవార్త



రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డిసెంబర్ 2 నుంచి 15 వరకు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే లో భాగంగా శుక్రవారం కలకోవ గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ అమర్ కుమార్ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 8 మందికి పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా స్పర్శ లేని రాగి రంగు కలిగిన మచ్చలు కలిగిన వారు ఎవరైనా ఉంటే వారు వెంటనే ప్రాథమిక ఆరోగ్యమునకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు ఏఎన్ఎం నాగమణి, ఏఎన్ఎం నరసమ్మ ఆశలు తదితరులు పాల్గొన్నారు

## డెస్క్ బెంచీలు సైన్స్ కిట్ బహుకరణ

నడిగూడెం, డిసెంబర్ 13, (ప్రభాతవార్త



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ పరిధిలో పనిచేస్తున్న కొల్లు సురేష్ కుమార్ శుక్రవారంతను చదువుకున్న మండలంలోని తెల్లబల్లి ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానంలో కొనసాగాలని కోరు కున్నారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ పాఠశాలకు డెస్క్ బెంచీలు. 50 వేల రూపాయల విలువ చేసే సైన్స్ కిట్ .పబ్లిక్ అడ్రస్ సిస్టం. కంప్యూటర్ ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని తెలియజేయడం జరిగింది అదేవిధంగా తను చదువుకున్న బడి యొక్క రుణం తీర్చుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పులిజాల రాంబాబును పరామర్శించిన కొర్ర రామ్ సింగ్ నాయక్

దేవరకొండ, (ప్రభాతవార్త, డిసెంబర్ 13:



మండలంలోని బొడ్డుపల్లి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల రాంబాబును హైదరాబాదు లోని హిమగిరి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ చికిత్స పొందు తున్న రాంబాబును శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో ఈనెల 19న నిర్వహించే ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం బహిరంగ సభకి రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ హాజరవుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు, ఈ మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, మల్యాల అంగడి బజార్ వద్ద శుక్రవారం ధర్మ యుద్ధం పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు, కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కన్వీనర్ శివ, జిల్లా కమిటీ సభ్యులు ప్రణీత్ ,మండల కమిటీ సభ్యులు మనోజ్, లక్ష్మీరాజం ,నవీన్,జలీల్ ,కరీం అజయ్ ,నరేష్, అనుదీప్, గంగరాజన్ పాల్గొన్నారు

## మిర్యాలగూడలో మదకద్రవ్యాల వేటలో ఆకస్మిక తనిఖీలు

మిర్యాలగూడ, డిసెంబర్ 13,( ప్రభాతవార్త



మాదకద్రవ్యాల అక్రమ రవాణా కట్టుదిట్టంగా అమలు చేసేందుకు డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు మిర్యాలగూడ పట్టణం లోని పలుచోట్ల శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలంతో డాగ్ స్క్వాడ్ బృందం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్,పలు కాలనీలలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారు. పౌరులు కూడా బాధ్యతతో ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్,టూ టౌన్,రూరల్ సి ఐ లు కోట కరుణాకర్, పి.నాగార్జున, కే. వీరబాబు, ఎస్సైలు సుధీర్ కుమార్, లోకేష్, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## హరికిషన్ ఇప్పనపల్లి ఉన్నత పాఠశాలకు ఆరో ప్లాంట్ బహూకరణ

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంటును బహూకరించారు ఈ మేరకు పట్టణానికి చెందిన సిరిపురం రమ రాజేందర్ దంపతుల కుమారుదు



రామ్మూర్తి 60 వేల విలువైన ఆరో ప్లాంటును పాఠశాలకు బహు కరించారు ఇప్పనపల్లి సాంబయ్య కుటుంబ సభ్యులు అమెరికాలో ఉండడంతో వీరు పాఠశాల పరిస్థితిని వారికి వివరించగా ఇప్పనపల్లి సాంబయ్య ప్రోద్బలంతో వారు ఈ ఆరోప్లాంటును బహుకరించారు సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని అందుకోసమే ఆరో ప్లాంటును అందజేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు

# నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైన్రేజి నిర్మాణం

...కాంట్రాక్టర్‌ను నిలదీసిన కాలనీవాసులు

..నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారుల తీరు

**మునుగోడు,డిసెంబర్13,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలోని సంతలో ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత లోపించిందని శుక్రవారం కాలనీవాసులు కాంట్రాక్టర్‌ను నిలదీశారు. నాసిరకంగా డ్రైనేజీ నిర్మాణం మూడు వంకలుగా మలుపులు తిప్పి నిర్మిస్తున్నారని ,ఎస్టిమేషన్ ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ నిర్మాణం చేపడు తున్నారని ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టుగా కనిపి స్తుందని అన్నారు.డ్రైనేజి అడుగుభాగంలో 8 ఇంచులు,40ఎంఎం కంకరతో అడుగుభాగం నిర్మించాల్సి ఉంది. కానీ 20ఎంఎం కంకరతో 2 ఇంచులతో సరిపెట్టడం సమంజసం కాదన్నారు.సిమెంట్ ఇసుక తక్కువ మోతాదులో వాడుతూ డ్రస్ట్‌ను మాత్రం ఎక్కువ వాడుతూ ఇష్టంఉన్న రీతిలో డ్రైనేజీ అడుగుభాగం ఏర్పాటు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.పంచాయతీరాజ్ ఏఈఈ కాంట్రాక్టర్‌తో కుమ్మక్కయ్యారని ,నాసిరంగా డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నప్పటికీ పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారన్నారు.పగటి సమయంలో పనులు చేయకుండా రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా డ్రైనేజీ



పనులు చేపట్టడంపై అధికారులపై తవ్ర విమర్శలకు దారి తీస్తుంది.పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి లక్షల నిధులు మంజూరు చేయిస్తే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు గ్రామస్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా నాణ్యత ప్రమాణాలు పాటించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చండూరులో మరో సైబర్‌మోసం



...బ్యాంకు ఖాతానుంచి రూ. 2లక్షలు మాయం

**చండూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:** సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. ఆ ఉచ్చులోపడి అమా యకులతో పాటు అవగాహన ఉన్నవారు రెప్పపాటులో మోసపోతున్నారు. గతంలో ఒకరిఖాతా నుంచి రూ.లక్ష కొట్టేసిన ఘటన మరువక ముందే తాజాగా మరొక సంఘటన ఆలస్యంగా తెరమీదకు వచ్చింది.నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన ఓ వ్యాపారస్తునికి గత శనివారం క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్స్ జమ అవుతాయని బ్యాంకు లోగోతో కూడిన ఓ లింక్ వచ్చింది.దానిని ఓపెన్ చేయడానికి సంశచయించిన అతను క్రెడిట్ కార్డుకి సంబందించిన బ్యాంకు ఉద్యోగిని లింక్ ఓపెన్ చేయవచ్చా అని సంప్రదించారు.బ్యాంకు లోగో ఉండటంతో సదరు బ్యాంకు ఉద్యోగి కూడా నిజమే అయి వుండొచ్చనే నమ్మకంతో సరే అని చెప్పాడు. లింక్ ఓపెన్‌చేసి వారు అడిగిన వివరాలు నమోదు చేశాడు.కొద్ది సేపటికే వ్యాపారస్తుని క్రెడిట్ కార్డు,ఖాతా నుండి రెండు సార్లు 46వేల చొప్పున 2లక్షల 20వేల రూపాయలు డెబిట్ అయినట్లు మెసేజ్ రావడంతో మోసపోయానని గమనించి బ్యాంకుకు వెళ్లి ఖాతాను బ్లాక్ చేయించానన్నారు. అనంతరం సైబం్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏమైనప్పటికీ వాట్సప్‌లో వచ్చే లింక్‌లతో జాగ్రత్తగా ఉండాలని లేకపోతే సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ఏపిజివీబీ బ్యాంకు సేవలకు అంతరాయం

...ఏపిజీవిబి బ్యాంకు టిజి జివిబీలో విలీనం

...పేరులోనే మార్పు ,సేవలో ఎలాంటి మార్పు ఉండదు

...ఖాతాదారులు అత్యవసర లావాదేవీలు 27లోగా చేసుకోవాలి

....బ్యాంకు మేనేజర్ కెహెచ్. నాయక్



**చింతపల్లి,డిసెంబర్13,ప్రభాతవార్త:** చింతపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాదారులకు ఈ నెల 28 నుండి 31వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చని చింతపల్లి ఎపిజివిబీ బ్యాంకు మేనేజర్ కెహెచ్.నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం డిఎఫ్ఎస్ వారి ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్రానికి మాత్రమే పరిమితం అవుతున్నాయి.తెలంగాణ రాష్టంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా విలీనం చేయబడి తమ కార్య కలాపాలను కొనసాగిస్తాయని తెలిపారు. ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈ నెల 28 తేదీ నుండి 31 వరకు చింతపల్లి శాఖలో బ్యాంకు సేవలు ,అన్ని ఆన్‌లైన్ లావాదేవీలు ,మొబైల్ బ్యాంకింగ్ యుపిఎల్, ఎటిఎం ఖాతాదారుల సేవ కేంద్రాలు సిఎస్‌పి సేవలు అందుబాటులో ఉండక పోవచ్చని, ఖాతాదారులు ముందస్తుగా గానీతదుపరిగానీ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని కోరారు.ఇట్టి సౌకర్యానికి ఖాతాదారులు సహకరించి అత్యవసర లావాదేవీలు 27లోపు పూర్తి చేసుకోవాలని కోరారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జరుపుల లక్ష్మీతిరుపతి

*డిండి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం వెలువడిన ఫలితాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జరుపుల లక్ష్మీతిరుపతి ఎన్ని కయ్యారు. గత 5 సంవత్సరాల నుండి ప్రతాప్ నగర్ గ్రామా సర్పంచ్ గా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేశారు. ఈ సందర్భంగా చేర్పుల లక్ష్మి తిరుపతి మాట్లాడుతూ తన గెలుపునకు సహకరించిన దేవరకొండ శాసన సభ్యులు శ్ నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా తన గెలుపు కోసం అహర్నిశలు కష్ట పడి పనిచేసిన ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు.


## దీక్ష కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

*కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్ ) ఆధ్వర్యంలో పెండింగ్ డి.ఏ.లు, పి.ఆర్.సి. సాధన కోసం డిసెంబర్17న ఇందిరా పార్క్ హైదరాబాద్ లో నిర్వహించే ధర్మాగ్రహ దీక్షా కార్యక్రమ పోస్టర్ ను మధ్యాహ్న భోజన విరామ సమయంలో కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల శాఖ అధ్యక్షులు పాండరి, కట్టంగూర్, కేతేపల్లి, నకిరేకల్, శాలిగౌరారం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మునుగోడు



వార్త

## చండూరు తహసీల్దార్‌కు సన్మానం

*చండూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:*



చండూరు మండల తహసీల్దార్ నల్లగొండ జిల్లా తహసీల్దార్‌ల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంద ర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ2 ఛాంబర్ ఆఫీస్‌లో నల్లగొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మేకల సాగర్‌రెడ్డి, రైతు సేవా సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ కట్ట భిక్షంలు ఆయనను శాలువా,బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

...ఎస్ఐ యాదయ్య



**చింతపల్లి,డిసెంబర్13,ప్రభాతవార్త:** హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నసర్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద అతి వేగంతో వెళుతున్న వాహనాల వేగం తగ్గించడానికి బోలాడ్స్ ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిపై ఉన్న గ్రామాల వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బోలాడ్స్ ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. మండలం లోని నసర్లపల్లి గ్రామం వద్ద వాహనదారులకు ఈ బోలాడ్స్ ఫ్లైట్ లైట్‌లు కిలోమీటర్ దూరం నుంచే కనిపిస్తాయని ,అందుకు అనుగుణంగా వాహన చోదరకులు తమ వాహనాల వేగాన్ని తగ్గించి సురక్షితంగా వెళ్లాలని ఆయన సూచించారు.

## నీటి శుద్ధి ప్లాంటును సద్వినియం చేసుకోవాలి : ఎమ్మెల్యే



**డిండి, డిసెంబర్ 13, ప్రభాతవార్త** డిండి మండల పరిధిలోని కాళ్యా తండాలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్దినీటి ప్లాంట్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దుల శీను, డిండి మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి, బధ్య నాయక్, తేజు నాయక్, మండల నాయకులు యాదగిరి రావు,వెంకట్ రెడ్డి,రామ్ కిరణ్,నాగర్జున రెడ్డి,ఆనంద్ రెడ్డి, రెక్యా నాయక్, లోఖ్యా నాయక్,లక్పత్తి నాయక్, మహమ్మద్ అలీ,శంకర్ నాయక్,రాజు,రవి, ముడావత్ గోపాల్ నాయక్, శశిదర్ రెడ్డి, రాంరెడ్డి,రామ చంద్రయ్య, ఎంపిడిఓ వెంకన్న,తహసీల్దార్ ఆంజనేయులు, బాబురామ్ నాయక్ పాల్గొన్నారు.

# అక్రమాల పుట్ట పగిలితేనే అసలు గుట్టు రట్టయ్యేది

**మద్యం అమ్మకాల అక్రమ వసూళ్ళ ఆరా తీయడానికి రంగంలోకి విజిలెన్స్ శాఖ అధికారులు...**
**ఎక్సైజ్ అధికారుల్లో మొదలైన గుబులు**

**రామన్నపేట, డిసెంబరు13 ప్రభాతవార్త** మమ్మల్ని ఎవరేం చేయలేరని ఎవరివాటాలు వారికి అందజేస్తున్నాం అంటూ విర్రవీగిన మద్యం వ్యాపారులు, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు గుండెల్లో గుబులు మొదలైందని వారిశాఖ సిబ్బంది ద్వారా వినవస్తుంది. కారణం ఈ అక్రమాలపై ఆరా తీయడానికి విజిలెన్స్ శాఖ రంగంలోకి దిగనున్నట్లు వారికి అందిన పక్కా సమాచారమే. గత కొంత కాలంగా రామన్నపేట ఎక్సైజ్ పరిధిలోని చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేటలో, అలాగే ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని మోటకొండూరు, ఆలేరు, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, రాజపేట, బొమ్మల రామారం మండలాల్లో కొనసాగుతున్న అక్రమ మద్యం అమ్మకాలతో, పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్‌షాపులతో ఇక్కడి వ్యాపారుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఇంత బాహటంగా మందుబాబుల జేబులకు చిల్లు పెడ్తూ వారిని నిలువునా దోచుకుంటున్నా ఏ ఒక్కరోజు కూడా సంబంధిత ఎక్సైజ్‌శాఖ అధికారులు బెల్ట్‌షాపులపై దాడులు చేసిన దాఖలాలు మాత్రం శూన్యం. ఈ బెల్ట్ వ్యాపారంతో చిన్నతనంలోనే యువకులు మద్యానికి బానిసలుగా మారి విచ్చలవిడిగా తాగుడుకు బానిసలై మృత్యువాతకు గురవుతున్నారు. ఈ వ్యాపారుల అక్రమార్జనకు బీదబిక్కి ఆడబిడ్డల పుస్తెలు సైతం పోగొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక్కడి మద్యం వ్యాపారులు ఏళ్ళ తరబడి ఈ రంగంలో ఉంటూ అక్రమ మద్యం తయారీకి తెరలేపినట్లు స్పష్టమైన సమాచారం. ఆలేరు, రామన్నపేట ఎక్సైజ్ పరిధిలోని మద్యం దుఖానాలపై, బెల్ట్ వ్యాపారంపై దాడులు జరుగకుండా ఇక్కడి ఎక్సైజ్ అధికారులు కొందరు జిల్లా స్థాయిలో బేరసారాలు జరుపుతున్నట్లు ఈ శాఖలోని కిందిస్థాయి సిబ్బంది చెపుతున్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని అడ్డుకుని మద్యంప్రియుల ప్రాణాలను కాపాడాలని పత్రికల్లో ప్రచురించినా, ప్రజాసంఘాలు గగ్గోలు పెడుతున్నా ఎక్సైజ్‌శాఖ అధికారుల్లో చలనం లేకపోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. వీరి ఆగడాలను అరికట్టాల్సింది పోయి ఇక్కడి మద్యం అక్రమ వ్యాపారులకు ఎక్సైజ్ అధికారులు రక్షణ కవచంగా నిలుస్తూ వారి వ్యాపారానికి పూలబాటలా మారా రంటూ స్థానికులు అంటున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోకపోవడంతో ఎక్సైజ్‌శాఖలో ఎంత స్థాయిలో అవినీతి వేళ్ళూనుకొని ఉందో పక్కా సమాచారం ద్వారా తెలుసుకున్న విజిలెన్స్ శాఖ అధికారులు రంగంలోకి దిగుతున్నారనే స్పష్టమైన సమాచారం అందడంతో వారిలో గుబులు మొదలైందని తెలుస్తుంది. ఈ అక్రమాల పుట్ట పగిలితేనే అసలు గుట్టు బయట పడ్తుందని, అప్పుడు ఎవరెవరు ఎంతెంత దిగమింగారో తేట తెల్లమవుతుందని వీటికి కారణభూతులెవరో తెలుస్తుందని ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## కుక్కల దాడిలో వానరం మృతి

**చిట్యాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో వానరంపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. లేవలేని స్థితిలో ఉన్న వానరానికి కాలనీకి చెందిన పాల శంకర్ చేరదీసి ఆహారం అందచేసి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామికి తెలియపరచారు. వైద్యం అందించడం కోసం పశువైద్యాధికారికి తెలవగా పశువులకు వైద్యం చేసే రేముడాల ఆనంద్ గాయపడిన వానరానికి మందులు అందచేసినా ఫలితం లేక వానరం మృతి చెందినది. యాదృచ్ఛికంగా వానరానికి వైద్యం అందజేసిన ఆనంద్ ఆంజనేయ స్వామి మాలదారుడు. మున్సిపల్ సిబ్బంది వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## యాదయ్యకు ఘన నివాళులు

**చిట్యాల, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ నాగిళ్ల యాదయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యాదయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిట్టా సరోజ, బొబ్బలి సుధాకర్ రెడ్డి, చొప్పరి మల్లేశం, జిట్టా స్వామి, పాలమాకుల అర్జున్, గుండా యాదయ్య, రుద్రవరం మహేష్, బొబ్బలి వెంకట్ రెడ్డి, పోతులూరి లింగయ్య తదితరులు ఉన్నారు.

## ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**- దరఖాస్తుదారుల వివరాలు యాప్‌లో పక్కాగా నమోదు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :**



ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జనగామ మున్సిపల్ పరిధిలోని 20, 2వ వార్డుల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల ఇళ్లకువెళ్లి సమాచారం అడిగి తెలుసుకున్నారు. సొంతస్థలం ఉందా? ప్రస్తుతం ఉంటున్న ఇల్లు ఎవరిది? ఖాళీస్థలం ఉంటే ఎక్కడ ఉంది, అందుకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా అని ఆరాతీశారు. అలాగే దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వేచేపట్టే వార్డులకు సంబంధించిన దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారాన్ని అందించాలన్నారు. అలాగే నియమనిబంధనలను పాటిస్తూ ఎటువంటి తప్పులు లేకుండా సరైన విధంగా సమాచారాన్ని సేకరించి, ఆన్లైన్లో నమోదు చేయాలని సర్వేయర్‌లను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకురుమసంఘం అధ్యక్షుడిగా పరిదే మల్లేష్

**బచ్చన్నపేట, డిసెంబరు13 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. గొల్లకురుమ సంఘం అధ్యక్షుడిగా పరిదే మల్లేష్ ఉపాధ్యక్షులుగా వస్తారు నర్సింలు, కార్యదర్శిగా బొడ ఐలయ్య, కోశాధికారిగా ముర్రి సిద్దులు, డైరెక్టర్లుగా తుప్పతి బాలయ్య, రెంట శ్రీనివాస్, బండినాగేష్, బడికె బాలసిద్దులు, పోతుల చంద్రమోళి, బుడిగే బాలరాజు, బీదాని నరేష్, సలహాదారు తుప్పది నరసింహులు, బుడిగె నవీన్‌లను ఎన్నుకున్నారు.

## మెప్మా ఉద్యోగుల ముందస్తు అరెస్టు

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**



హైదరాబాదులో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న మెప్మా ఉద్యోగులను హాలియా పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో జి. సుధామయి, జి. ప్రమీల, బి. విజయ, సిహెచ్. శ్రీహరి, కే. రమణ, ఆర్.నాగమణి, పి. అన్ను, ఆర్. రేణుక, బి.సుజాత, ఎన్.పద్మ, బి. శ్రీవాణి, టి. ధనలక్ష్మి , సుశీల, పి. రోజా రాణి తదితరులు ఉన్నారు.

## త్వరలో అందుబాటులోకి సిటీస్కాన్ సేవలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**జనగామ, డిసెంబరు13 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలోని మాతాశిశు ఆరోగ్యకేంద్ర సందర్శనలోభాగంగా ఆస్పత్రిలో త్వరలోనే అందుబాటులోకి సిటీస్కాన్‌సేవలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం మాత శిశు ఆరోగ్య కేంద్ర సందర్శనలో భాగంగా సిటీ స్కాన్ లేకపోవడంవల్ల కలుగుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గమనించి ఈవిషయమై డిఎంఈ, మంత్రుల దృష్టి కి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నిరుపేద రోగులకు ఆర్థిక భారం తప్పించేందుకు, అలాగే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి సిటీ స్కాన్ యంత్రం మంజూరైన నేపథ్యంలో శుక్రవారం ఎర్బిస్ (ఇఆర్‌బిఐఎస్) కంపెనీ ప్రతినిధులు, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావుతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తో సమావేశమై ఇన్స్టాలేషన్ ప్రక్రియపై సమీక్షించారు. త్వరలోనే ఈ సిటీస్కాన్ యంత్రం ఆసుపత్రికి చేరుకుంటుందని, ఆవెంటనే ఇన్స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు.

## ఇండ్ల సర్వే వివరాలల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

**జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :**



జిల్లాలోని పెంబర్తి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ లు సర్వే చేస్తున్న తీరును, దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాల నమోదులో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, దరఖాస్తుదారుల వివరాల సేకరణలో ఖచ్చితత్వం పాటించాలని సర్వేయర్‌లకు ఆయన సూచించారు. అనంతరం జిల్లాకేంద్రంలోని ధర్మకంచలో గలమినీ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎంకప్ క్రీడాపోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 16నుంచి 21వరకు జిల్లాస్థాయి సీఎంకప్ క్రీడాపోటీలు జరుగనున్నట్లు తెలిపారు. అందుకు తగినట్లుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మౌళిక వసతులను కల్పించాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ సీఈఓ సరిత, డీవైఎస్ఓ వెంకటరెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా, మండలాల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్

### పెంచిన డైట్ చార్జీల కార్యక్రమ. ఏర్పాట్ల విషయమై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 13*

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను ఈనెల 14న అట్టహాసంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో పెంచిన డైట్ చార్జీల వివరాలను ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, కేజీబీవీ హాస్టల్లో అందరికీ కనిపించే విధంగా ఫ్లెక్సీ ల ద్వారా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీటీవోలను ఆదేశించారు. శుక్రవారం ఆమె పెంచిన డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమ ఏర్పాట్ల విషయమై సంబంధిత జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 40 డైట్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందేనని , అంతేకాక డైట్ మెనూ లో సైతం కొన్ని మార్పులు తీసుకురావడం జరిగిందని, కాస్మోటిక్ చార్జీలు సైతం పెంచడం జరిగిందని అన్నారు. ఈనెల 14న నిర్వహించనున్న డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను తప్పనిసరిగా ఆహ్వానించాలని చెప్పారు. వీరితోపాటు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడా లన్నారు. అన్ని గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు, హాస్టళ్ళు పరిశుభ్రంగా ఉండాలని, ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల వివరాలను ప్రతి గురుకులం,కెజిబివి, హాస్టల్లో ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు.



జిల్లాలో సుమారు 204 రెసిడెన్సియల్ పాఠశాలలు ఉన్నాయని, అలాగే కేజీబీవీలు ఉన్నాయని ఆమె చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ల సర్వేపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలోని కొన్ని మండలాలలో జిల్లా సరాసరి కన్నా సర్వే బాగా నిర్వహిస్తున్నారని, అందుకు ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయా మండలాల అధికారులను అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ల సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా ఇలాగే కొనసాగించాలని అన్నారు. ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్2 పరీక్షలు నల్గొండ జిల్లాలో ఎలాంటి ఫోరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తదితర అంశాలపై ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు.

# జిల్లాలో గ్రూప్ ॥ రాత పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 13** ఈ నెల 15 వ తేది (ఆదివారం), 16 వ తేది (సోమవారం) రెండు రోజులు పాటు జరిగే గ్రూప్॥ రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.నల్గొండ జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్గొండ లో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్



సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని మరియు పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరిక

*పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

గుడి పల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూరబోయిన రమేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి వర్ర శ్రీను, బిజెపి సీనియర్ నాయకులు భూతం యాదగిరి, వార్డు సభ్యులు ఆంజనేయులు, పలువు చెరువు డైరెక్టర్ వెంకటయ్య లతో పాటు 50 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్ అధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో చేరారు, అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తర్వాత అర్హులైన వారందరికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని, ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ తేర సత్య నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియా నాయక్ ,గుడిపల్లి



గ్రామశాఖ అధ్యక్షులు జానపాటి రామలింగం,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వడ్లపల్లి చంద్రారెడ్డి,శీలం శేఖర్ రెడ్డి,ఇటికాల జగన్ మోహన్ రెడ్డి,చాట్లపర్తి రుక్మారెడ్డి,వర్కాల దామోదర్ రెడ్డి,సముద్రాల పరమేశ,వడ్లపల్లి వెంకట్ రెడ్డి,ఇటికాల చలపతి రెడ్డి,మార్కెట్ కమిటి డైరక్టర్ భూతం సైదులు,పడాల సైదులు, బండారు యాదయ్య, భూతం అచ్చాలు,భూతం సైదులు, ఎస్వి. టి,కొమ్ము గిరిబాబు,నడింపల్లి మల్లేష్,మోపూరి కుమార్,గున్ రెడ్డి లక్ష్మీ నర్సింహా రెడ్డి,గోసంగి స్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు కోట్ల శ్రీరాములు,యర్ర నరేందర్,పగిడిమర్రి కిరణ్,గణపురం మహేష్,నేలపట్ల సతీష్,పోచంరెడ్డి జగదీష్ రెడ్డి,భూతం జాన్ తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 13:** రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే నేనావాత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. తాటి కోల్ నుంచి గొల్లపల్లి వరకు వేస్తున్న బీటీ రోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తయితే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆయన తెలిపారు, అంతకుముందు తాటికోల్ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ నల్లగాసు జానీ యాదవ్, టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్స్ మెంబర్, భారత్ జోడో యాత్రి , తాటికోల్ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, మారుపాకుల సురేష్ గౌడ్, తిప్పర్తి రుక్మారెడ్డి, కొర్ర రామ్ సింగ్ నాయక్, దొంతినేని వెంకటేశ్వరరావు, బద్య నాయక్, తూమ్ నాగార్జున రెడ్డి, అంజయ్య,గిరి, మాజీ ఉప సర్పంచ్ సామల రవి, పల్స కాటం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, రమణ, మోతిలాల్ నాయక్, ఎంపీడీవో డానియల్ , ఏఈ తదితరులు పాల్గొన్నారు,



## నల్లగొండ వార్త



# బిజెపి సభ్యత నమోదు పై కితాబు

### పబ్బు వెంకటేశ్వర్లును సన్మానించిన నేతలు



**కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** నకిరేకల్ నియోజవర్గం కట్టంగూర్ మండలంలో 5 వేల సాధారణ సభ్యత్వాలను, 56 క్రియాశీలక సభ్యత్వాలను చేయడంతో పాటు మండల వ్యాప్తంగా 20 మంది నూతన బూత్ అధ్యక్షులు లను ఏకగ్రీవముగా ఎన్నుకోవడంపై తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ లు హర్షం వ్యక్తం చేస్తూ కట్టంగూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ను సన్మానించారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు పై సమీక్ష సమావేశంలో మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు పై మండల నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నేతలు ఇచ్చిన స్ఫూర్తితో మండలంలో బిజెపిని మరింత విస్తృత పరుస్తామని వెల్లడించారు.

# క్రీడా పోటీలతో ప్రతిభ వెలుగులోకి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** క్రీడా పోటీల ద్వారా యువత



ప్రతిభా సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెంలో యంటిఆర్డీయస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా పోటీలను సద్విని చేసుకొని క్రీడాకారులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభించి బ్యాటింగ్ చేయగా బౌలింగ్ ను మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి వేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, నాయకులు మెట్పల్లి శివ శంకర్, మర్రి రాజరత్నం అయితగోని నరసింహ గౌడ్ బుచ్చాల వెంకన్న గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, అయితగోని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఆవేస్ చిస్తి ప్రమాణ స్వీకారం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) కే గంగాధర్ లు పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్ , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి , మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం , ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ ను ఘనంగా సన్మానించడం జరిగినది.



## రైతులకు బేడీలు వేసిన పోలీసులపై చర్య తీసుకోవాలి

**రామన్నపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



సంగారెడ్డి జిల్లా లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన రైతుల పట్ల పోలీసుల వైఖరి సరైంది కాదని రైతులకు సంకెళ్ల వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లిన పోలీసులపై చర్య తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల భూముల్లో ఫార్మా కంపెనీ పెట్టాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలో అరెస్ట్ అయిన హిర్య నాయక్ అనే రైతుకు గుండె నొప్పి రావడంతో జైలు నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ లో తీసుకుపోకుండా పోలీసు వాహనంలో బేడీలతో తీసుకెళ్లడం రైతులను దొంగలుగా నేరస్తులుగా చిత్రీకరించడమేనని వారు విమర్శించారు గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే కోర్టులు సైతం మందలించాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఘటనకు సంబంధించిన బాధ్యులపై ప్రభుత్వం బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలని ఆరో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు విజయభాస్కర్ కందుల హనుమంతు బోళ్ల వెంకన్న అంబటి సురేందర్ రెడ్డి పులిబిత్యం కరగంటి మల్లయ్య

## తెలంగాణ రాష్ట్రమే లేకుంటే మీకు పదవులు ఎక్కడివి.

**మోత్కూర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త.**



కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం చేపట్టి తెలంగాణ రాష్ట్రం సాధించి సాధించిన రాష్ట్రంలో పదవులు పొందిన తర్వాత కేసీఆర్ ను విమర్శించడం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు కు తగదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి అన్నారు శుక్రవారం మోత్కూరులో మండల కేంద్రంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే పొగిడితే మాకు అభ్యంతరం లేదు గాని కెసిఆర్ విమర్శించడం తగదని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదవులు పొందినవారు కేసీఆర్ విమర్శిస్తే ఊరుకోమని ఆయన తెలిపారు కెసిఆర్ను విమర్శిస్తే తెలంగాణ ప్రజలు సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్తారని తెలిపారు అమలు కానీ గ్యారంటీలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు తప్ప ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నమ్మకద్రోహం చేశారు ఆయన అన్నారు

## నేడే తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ.

**వలిగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు స్వర్గీయ జిట్ట.బాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా బీబీనగర్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విగ్రహావిహాన్ని నేడు ఆవిష్కరించనున్నారు. శుక్రవారం పట్టణంలో జిట్ట అభిమానులు విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమ నాయకులు రాష్ట్ర నాయకులు అందరూ హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కళ్లెం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, చిలుకూరి సత్తిరెడ్డి, శీలం స్వామి, బత్తిని రవీందర్, బొల్లు శ్రీనివాస్, నానచర్ల రమేష్, కొండూరు సత్తయ్య, మస్కు నరసింహ, అంబటి మోహన్, బత్తిని సత్యనారాయణ, కాసుల వెంకన్న, పబ్బు స్వామి, దండు మల్లికార్జున్, కూర వెంకటేశం, బత్తిని బిక్షపతి, కొండూరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ లోక్ అదాలత్లను వినియోగించుకోవాలి

**రామన్నపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

ఈనెల 14న రామన్నపేట లోని కోర్టు ఆవరణలో జరిగే నేషనల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష లు సూచించారు. శుక్రవారం మండల్ ఈగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ నూకదాలతో కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నేషనల్ లోక్ అదాలకులో పలు రకాలైన కేసులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ లిటిగేషన్ ఇలాంటి అనేక రకాల కేసులలో లోక్ అదాలత ద్వారా సంబంధిత బాధితులు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని వారు కోరారు ఈ సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై మల్లయ్య లీగల్ ఎయిడ్డు ప్యానల్ లాయరు మామిడి వెంకట్ రెడ్డి కోర్టు సూపర్డెంట్లు నారగోని గంగాభవాని బాలగోని శివరాజ్ తదితరులు పాల్గొన్నారు






## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయుత.

**వలిగొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని అరూరు గ్రామానికి చెందిన పడిగం లక్ష్మీనరసమ్మ



అనారోగ్యంతో మృతిచెందిగా అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ చిట్టేడి. జనార్ధన్ రెడ్డి శుక్రవారం మృతురాల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సత్యనారాయణ 3000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకుడు బండారు నర్సిరెడ్డి, కనకాచారి, ఆవుల స్వామి, బండి. రవికుమార్, కళ్లెం. బాల శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ

**బీబీనగర్ డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు దివంగత జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నేడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చింతల లక్ష్మీనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విగ్రహావిష్కరణ కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమరం శంకర్, పాశం శంకర్ రెడ్డి, కడెం సాయిలు, గాండ్ల రవి, మద్దూరి జంగయ్య, సందీప్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్.

**మోత్కూర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త.**

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కొప్పుల సుధీర్ రెడ్డి అన్యపు పద్మకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు కొప్పుల సుధీర్ రెడ్డికి 60 వేల రూపాయలు చెక్కును పద్మకు 20 వేల రూపాయలు చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెగోని రామచంద్ర గౌడ్ వైస్ చైర్మన్ బోల్లపల్లి వెంకటయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు మలిపేది మల్లారెడ్డి మందుల సురేష్ అన్నెపు పద్మ భయ్యని రాజు బుంగపట్ల యాకయ్య బుద్ధం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు



# బాలికల విద్యను ప్రోత్సహించాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*

అడబిడ్డ చదువు అవనికి వెలుగు అనే సూక్తితో బాలికల విద్యను ప్రోత్సహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బాలికలకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగామిర్యాలగూడ మండలంలోని అవంతీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నూతన బాలికల జూనియర్‌కళాశాల నూతన భవన ఏర్పాటుకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరూ.3.25కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా నిర్మిస్తున్న నూతన జూనియర్ కళాశాల భవనం అందుబాటులోకి వస్తే ప్రభుత్వంగ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి బాలికలు ఉచితంగా మెరుగైన నాణ్యమైన విద్యను అన్ని వసతులతో అందించవచ్చన్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాల విద్యానభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం వారికినాణ్యమైన పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించేందుకు



మెస్‌చార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలను40శాతం పెంచిందన్నారు. కళాశాల నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఇంటర్ క్లాస్‌లుప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఇంచార్జి ఎంపిడిఓ రమేష్, ఎంఇఓ బాలునాయక్, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్యగౌడ్, నాయకులు ఇంద్రపల్లి శ్రీనివాస్, రామన్న, సురేష్, చెన్నబోయినరమేష్, నాగరాజు, నర్సింహ్మా, మచ్చ సైదులు, బుచ్చిబాబు, మహేష్, వంశీ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.




## హర్యానా గవర్నర్ ను కలిసిన రాజాపేట బిజెపి బృందం

*రాజాపేట, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*



రాజపేట భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు శుక్రవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను ధర్మారెడ్డి గూడెంలో ఘనంగా స్వాగతం పలికారు. బండారు దత్తాత్రేయ పాల్గొన్న కార్యక్రమం లో రాజపేట బృందం కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గుజ్జ రామ చెంద్రం, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి,బూరెళ్ల శ్రీనివాస్, మార్క శివ,భోగ పాండు, బీమనపల్లి రమేష్, మార్క నరేందర్, తమ్ముళి వెంకటేష్ మార్క శ్రవణ్, ఇమ్మడి ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానమే అలం కిరణ్ లక్ష్యం

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*

మెదడులో రక్త ప్రసరణ వ్యవస్థ గురించి తెలుసుకోవడం ద్వారా మానవ అభివృద్ధి జరుగుతుందని అశించినఅల్లం కిరణ్‌ను అశయం నెరవేరక ముందే అగ్ర రాజ్యాల నేరపూరిత ఆలోచన విధానం అల్లం కిరణ్‌ను చంపేసిందనిప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. అల్లం కిరణ్ 17వ వర్ధంతి సందర్భంగా స్థానిక లోటస్ హైస్కూ ల్లోశు క్రవారం అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న అగ్ర రాజ్యాల నేరపూరిత ఆలోచన విధానం అనేక అలజడులు అశాంతులకు కారణమవుతుందన్నారు.అనంతరం అల్లం రాజయ్య మాట్లాడుతూ ఉత్పత్తిలో మార్పు తీసుకరానంత వరకు ఆ ఉత్పత్తి సమాజానికి ఉపయోగపడనంత వరకుసమాజ అభివృద్ధి జరగదని కిరణ్ నమ్మేడవాడన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో



విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు మెమోంటోలు, పతకాలు అందజేశారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న నమూహ రైటర్ సెక్యులర్‌ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అల్లం శోభారాణి, సీనియర్ పాత్రికేయులు పున్నాకృష్ణమూర్తి, కవి రచయిత మోహన్ ఋషి, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, కస్తూరిన ప్రభాకర్, మర్రి మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, కందుకూరి సుదర్శన్, కొండల్‌రెడ్డి,అంబటి నాగయ్య, లోటస్ హైస్కూల్ కరస్పాండెంట్ చైర్మన్ వరప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ సాహితి, ఉదయ, బీసం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వం లక్ష్యం

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*



విద్యార్థులను క్రీడలలో ప్రోత్స హించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సిఎం కప్ పోటీ లునిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారె డ్డి(బిఎ ల్ఆర్) అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న మండల స్థాయి క్రీడోత్సవాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థి దశ నుండే క్రీడల పట్ల అసక్తి పెంచుకోవాలన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు కేవలం పల్లెలలో పరిమితమైపోకుండా ప్రపంచ స్థాయికి ఎదగాలని అకాంక్షించారు. క్రీడలతో శారీరక మానసికంగా బలంగా తయారు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ రవినాయక్, ఎంఇఓ బాలునాయక్, పిడిలు శ్రీనివాస్‌రెడ్డి, సైదులు,వెంకటరత్నం, ఇందిర, ఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమికి హద్దులు: సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డనందు గల సర్వేనెం: 60,61లలో గల ప్రభుత్వ భూమికి శుక్రవారం హద్దులు గుర్తించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అధ్వర్యంలో తహశీల్దార్ హరిబాబు, అర్.ఐ ఠాగూర్ రామకృష్ణ, సర్వేయర్ ఖాద్రిలుప్రభుత్వ స్థలంలో బోర్డు పాతారు. ఎవరైనా ఇట్టి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం లేదా అక్రమణ చేసినట్లయితే చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిటీ రోడ్డు కు, తాత్కాలిక మరమ్మతులు

*మాడుగులపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త :*



మాడుగులపల్లి మండలం లోని, పాములపాడు, మాడుగులపల్లి కి, పాములపాడు, కల్వల పాలెం, బొమ్మ కల్, ఆగా మోత్కూర్ మధ్య, రోడ్డు విపరీతంగా గుంతలు పడి ప్రయా ణికులు, వాహనదారులు ఇబ్బం దులు పడుతున్న నేపథ్యంలో, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో,, గురువారం, శుక్రవారం నాడు రోడ్డుపై, గుంతల కు తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నట్లు ఆర్ అండ్ బి (ఏ ఈ ) వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఈవ్‌టీజింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*

ఈవ్‌టీజింగ్‌కి పాల్పడితే చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు హెచ్చరించారు.జిల్లా ఎస్‌పి అదేశాల మేరకు శుక్రవారం మిర్యాలగూడ షీటీమ్ అధ్వర్యంలో పట్టణంలో ఉన్న జూనియర్ కళాశాలలు, హైస్కూల్స్ వద్ద ప్రత్యే తనిఖీలు చేసి పదిమంది అనుమానితులను గుర్తించి కౌన్సి లింగ్ ఇచ్చినట్లు తెలిపారు.



కళాశాలలు, పాఠశాలల వద్ద షీటీమ్ పోలీసులు సివిల్ డ్రెస్‌లో తనిఖీ చేస్తూ ఉంటారని విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు నాగార్జున, వీరబాబు, ఎస్ఐ నరేష్, ఎఎస్ఐలు ప్రభాకర్, షరీఫ్, కానిస్టే బుల్‌రా జేశ్వరి,సిబ్బంది మధు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ, కోటి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణి

*:మాడుగులపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*

:మాడుగులపల్లి మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన తవిటి శ్రీనివాస్ కు, 60,000/ పూసల పాడ్ గ్రామానికి చెందిన పొలగాని సతీష్ కు, 36,000/ కన్నెకల్ గ్రామానికి చెందిన బాధన బోయిన మంజులకు, శుక్రవారం నాడు ఎమ్మెల్సీ ఎమ్ సి కోటిరెడ్డి చేతుల మీదుగా, చెలక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సి ఎమ్ రిలీఫ్ ఫండ్, అనారోగ్యం తో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బంది తో, బాధపడేవారికి వరం లాంటిదని మాట్లాడారు,కార్యక్రమం లో మాడుగులపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖాసీం, బి ఆర్ ఎస్ మండల నాయకులు కాకునూరి వెంకన్న, సైదులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సి ఎమ్ కప్ 2024 పోటీలకు విద్యార్థుల ఎంపిక

*:మాడుగులపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త :*

మాడుగులపల్లి మండలంలోని పాఠశాల విద్యార్థులలో, ఉత్సాహ వంతులైన, ప్రతిభా వంతులైన, క్రీడాకారులను, మండలంలోని, సేవంత్ దే స్కూల్ లో, ఎంపిక లు నిర్వహించినట్లు, పల్లెల నుండి ప్రపంచ స్థాయికి ఎదిగేలా, విద్యార్థుల లో, మానసిక, శారీరక, ఎదుగుదలకు దోహదం చేస్తాయని, విద్యార్థుల క్రీడా ప్రతిభను, వెలికి తీసేందుకే, ఈ (సి ఎమ్) కప్ 2024 పోటీలని, మండల స్థాయిలో ఎంపికై న, విద్యార్థులు, జిల్లా స్థాయి లో పోటీలలో, పాల్గొననున్నట్లు తెలిపారు. ఖో ఖో నుండి 12మంది విద్యార్థులు, కబడ్డీ నుండి 12మంది, వాలీ బాల్ నుండి 10 మంది, ఖో ఖో బాలికల విభాగం నుండి 15 మంది ఎంపికైనట్లు (ఎమ్ ఎపి డి ఓ) తిరుమల స్వామి తెలిపారు.. ఈ కార్యక్రమం లో, మాడుగులపల్లి ఎమ్ ఈ ఓ వెంకటమ్మ, సంగీత, పీ ఈ టీ లు సేవంత్ దే పాఠశాల ప్రిన్సిపాల్ పీటర్సన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## మాలల మహాగర్జనను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త*



సామాజికంగా వెనుకబడిన సామా జిక, ఆర్థిక, విద్యా ఉద్యోగ రం గాల్లో సముచిత ప్రాధాన్యం కల్పి ంచాలనే లక్ష్యంతో పాటు ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలని కోరుతూ చేపట్టిన మాలల మహాగర్జనను విజయవంతం చేయాలనిమాలమహానాడు జాతీయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రవి, ముంధ్లగిరి కాంతయ్య, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్‌లు కోరారు. శుక్రవారం స్థానికంగా వారు హలో మాల-చలో గుంటూరుకార్యక్రమ గోడ పత్రికను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నరేష్, యువజన నాయకులు ఎర్రమాల దినేష్, రాష్ట్ర నాయకురాలు పెరుమాళ్లధనమ్మ, నాయకులు మట్టయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

మోతె.. డిసెంబర్13 ప్రభాతవార్త..

కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ రోడ్డు ప్రమాదం మృతి చెందగా బాధిత కుటుంబానికి 2 లక్షల చెక్కును పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి అందజేశారు. సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ భార్య మంద ఉమారాణి కి అందజేశారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా, ప్రమాదవశాత్తు మృతి చెందిన నామినీకి రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు మిక్కిలినేని సతీష్, నవిల రామ కోటీ, వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు గుండాల గంగులు, గాంధీ, నాయకులు ,సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు , గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి,కోటిలింగం వెంకయ్య, బాబు, ఉమేష్, ఏ. ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ , ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి వెంకన్న లింగయ్య ,సూరారెడ్డి ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

మోతె.. డిసెంబర్ 13 ప్రభాతవార్త..

ప్రజల ప్రాణాలను మంటగలిపి, రైతుల పంట పొలాలను బీడు భూములుగా మార్చే ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వెంటనే ఆపి, కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, దాని నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ రావిపహాడ్, కూడలి, సర్వారం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టు పక్కన గ్రామాలైన శెట్టి గూడెం, సర్వారం, కూడలి, కోట పహాడ్, అప్పన్నగూడెం, బురకచర్ల గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇథనాల్ కంపెనీ వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ కొన్ని కిలోమీటర్ల మేర మనుషులు నివాసం ఉండే పరిస్థితి లేదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం



అవుతాయని. దీంతో బంగ్నార పండే పంట భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు.ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు బలయ్యే ప్రమాదం ఉందని,ప్రజలు రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో ప్రజలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీను, గుగులోతు కృష్ణ నాయక్, కొండ భాస్కర్, సోమ గాని మల్లయ్య, నాయకులు వెలుగు మధు చేగువేరా, ఎర్రబోయిన మల్సూర్, కోడి లింగయ్య, బానోత్ రమేష్, ములుకూరి మణెమ్మ, పొడవంగి ఈదయ్య, కొప్పు వెంకన్న, దాసరి వెంకన్న, వెలుగు కృష్ణ, పగిళ్ల సంగయ్య, ములకలపల్లి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే

తుంగతుర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సత్యనారాయణ దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి స్థానిక నాయకులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, వివిధ పార్టీల



నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,గుండగాని రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,చిం తకుంట్ల బాబు, ఉప్పుల రాంబాబు, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సహచర తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

చింతలపాలెం,డిసెంబరు13 (,ప్రభాతవార్త)

: తెలంగాణా రాష్ట్రంలోనే హుజూర్ నగర్ ను ఆదర్శనియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు . మల్లారెడ్డి గూడెం నుండి రేవూరు మీదుగా రామాపురం వరకు రూ20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ చింతలపాలెం మండలమును అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ముందంజలో ఉంచుతానని తెలిపారు. సాగు , త్రాగు నీరు, రహదారులు, రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, విద్య, వైద్యం అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఆర్ అండ్ బి ఈ .ఈ సీతారాం, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, ప్రజా ప్రతినిధులు ,అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం


మోతె..డిసెంబర్13 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బిజినెస్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో శనివారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడె వాసుదేవ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అవకాశాన్ని సమీప గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నాగారం డిసెంబర్ 13ప్రభాతవార్త.



నాగారం మండల కేంద్రానికి చెందిన శిలోజు లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ మృతుడి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం కడియం పరమేశ్వర్ గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. డిసెంబర్ 13 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శుక్రవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు స్వామి వారి కళ్యాణ ాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు యూనిఫాం అందజేత

*తుర్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 2 లో శుక్రవారం పిల్లలకు ప్రభుత్వం నుండి వచ్చిన యూనిఫామ్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పుట్ట సునీత మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం అంగన్వాడీ పిల్లలకు మెరుగైన యూనిఫాములను అందజేస్తున్నట్టు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఉపాధ్యాయురాలు మీనా, పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ యువజన నాయకులకు పెద్దపీట

*ఆలేరు డిసెంబర్ 13 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం యువజన నాయకులకు పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రం లో స్థానిక వై ఎస్ ఎన్ గార్డెన్ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ విజయోత్సవ సభ నియోజకవర్గం అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా దుర్గామాత ఆలయం నుండి వై ఎస్ ఎన్ గార్డెన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ గుర్తించి కష్టపడి పని చేసిన యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకుల కు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థలలో యువజన నాయకులు సైనికులుగా పనిచేసే గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. రానున్న రోజులలో కష్టపడ్డారు నాయకులకు గుర్తించి మళ్ళి ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ప్రధానకార్యదర్శి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, ఆలేరు మండల బండ పల్లి మహేష్, గుట్ట ఉదయ్ గౌడ్, సద్విక్, రమేష్, బుగ్గ శ్రీను, అనిల్ శ్రవణ్, యూత్ మండల అధ్యక్షులు కందుల వినయ్, ఎన్ ఎస్ ఐ పట్టణ అధ్యక్షులు ఉతా పవన్, కాసుల భాస్కర్, పర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ పట్టణ, మండల అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే

*ఆలేరు డిసెంబర్ 13 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన ఊత పవన్ కుమార్ ఇటీవల నూతన ఆలేరు ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులుగా, కొలనుపాక గ్రామానికి చెందిన మండల అధ్యక్షులు గా గంధముల నవీన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో శుక్రవారం ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ విజయోత్సవ సభకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,మాజి ఎంపీపీ గందమాల అశోక్,కాసుల భాస్కర్, పర్శి నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీవ వైవిధ్య వారోత్సవాలు

*తుర్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని పిలుపు సమస్త సహకారంతో డక్కన్ డెవలప్మెంట్ సొసైటీ వారు ఏర్పాటుచేసిన జీవవైవిధ్య పండగల ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి చిరుధాన్యాల పంటలను ప్రోత్సహించాలని, మద్దతు ధర ఇవ్వాలని తహసిల్దార్ దేశ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా మాట్లాడుతూ మనం చూస్తున్న చెట్లు, పశువులు, పక్షులు, చెరువులు, గుంటలు, అడవి జంతువులు, భూమి, పంటలు, మనుషులు అన్నిటిని కలిపి జీవవైవిధ్యం అంటారని అన్నారు. వీటిని కాపాడుకోకపోతే మనిషి మనగడ కష్టమని అన్నారు. అనంతరం పిలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్ధన్ మాట్లాడుతూ వెబ్ ఆఫ్ లైఫ్ ఆట ద్వారా గ్రామీణ ప్రజలకు అర్థమయ్యే విధంగా జీవ వైవిద్యం అంటే ఏమిటి అది ఏ విధంగా నాశనం అవుతుందని తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి 72 మంది రైతులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పిలుపు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, కృష్ణ ,లక్ష్మి ,ఫాతిమా, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు



## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలి

*ఆలేరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని ఆలేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని మర్కట్ మక్కా మసీదులో పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి నయీముద్దీన్, ఎండి గౌస్, చోటే మియా, కలీముల్లా, ఎండి ఖలీల్ బాబా, గుడి మియా,ఎండీ బాబా, పట్టణ ముస్లిం మైనార్టీ, నాయకులు పాల్గొన్నారు

## హర్యానా గవర్నర్లు కలిసిన శంకర్

*ఆలేరు ,డిసెంబర్ 13 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను బీజేవైఎం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎగ్గిడి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*తుర్కపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్ర వారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బొ రెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పసుల సత ్యనాం ాయణయ ాదవ్,గ్రామప ంచాయతీ కార్యదర్శి శైలజ, కోట జాన్సన్, తదితరులు పాల్గొన్నారు






## రఘునాథపురంలో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక

*రాజాపేట డిసెంబర్ 13 ప్రభాతవార్త.*



రాజాపేట మండలం రఘునాథపురం లో భారతీయ జనత పార్టీ నూతన కమిటీ శుక్రవారం ఎన్నుకున్నారు . గ్రామశాఖ (శక్తికేంద్రం ఇంచార్జ్ )గా బీమనపల్లి రమేష్ ని ఎన్నుకున్నారు. .116 వ, బూతు అధ్యక్షులుగా తమ్మాలి వెంకటేష్ ,117 బురేలా శ్రీను ,118 బొగ పాండు ,119 కటకం నర్సిములు లను బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి , మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు , మండల బూత్ కమిటీ ఇంచార్జ్ మెండు భగువన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గుజ్జ రామచేంద్రం , బూర్గు శేఖర్ రెడ్డి , మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండీ రహిమాతుళ్ళ , యూత్ అధ్యక్షులు శ్రీరాముల హరి,మార్క నరేందర్ కటకం నగేష్, గొర్రెంకల పాండు, శెట్టి అశోక్ , బరిగే కృష్ణ, చెన్న నర్సిహులు, గొట్టిపాముల శ్రీను, కటకం పాండు, బొగ సత్య నారాయణ, పెండం బాలకిషన్, పాశికంటి శ్రీను, బల్ల బాలరాజ్, బొగ మహేష్, బింగి విరస్వామి, వేముల కృష్ణమూర్తి,కటకం నవీన్, మంగళ్ళపల్లి నర్సిహులు. పాల్గొన్నారు.

## కుర్రారంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

*రాజపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



రాజపేట మండలం కుర్రారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను బృందం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి, కమిటీ సభ్యులు పాండవుల బసవరాజ్ గౌడ్, నాగమణి, మాచర్ల సుమలత, నంద బాల నర్సయ్య తదితరులు ఉన్నారు.

## బొందుగులలో గొర్రెల, మేకల పెంపకం దారులతో సమావేశం

*రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త.*

రాజపేట మండలం లోని బొందుగుల గ్రామంలో గొర్రెల మేకల పెంపకదారుల అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు ఇంటాస్ ఫార్మ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది గొర్రెల మేకల పెంపకదారులు పాల్గొన్నారు. ఈ అవగాహన సమావేశంలో శీతాకాలంలో గొర్రెలకు మేకలకు ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, చలి నుండి మేకలను గొర్రెలను ఏ విధంగా రక్షించుకోవాలని, గొర్రెలను మేకలను ఎలాంటి గడ్డి రకాలు పెంచుకొని వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలనే విషయాల గురించి వివరించారు . ఈ అవగాహన సమావేశంలో మండల పశు వైద్యాకారి డాక్టర్. ఎం. చంద్రారెడ్డి, ఇంటాస్ ఏరియా మేనేజర్ బుచ్చయ్య, శ్రీనివాసరెడ్డి, జి. అశోక్, భానుచందర్ పాల్గొన్నారు..



# దత్త జయంతికి ఘనంగా ఘనంగా ఏర్పాట్లు

*. హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఈ నెల 14, 15.వ తేదీలలో జరిగే శ్రీ దత్తజయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు షిరిడి సాయిబాబా మందిరం అధ్యక్షులు త్రిపురమళ్ళ అంజయ్య తెలిపారు, శుక్రవారం షిరిడి సాయి సమాజం కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయిబాబా మందిరం ఈనెల 14, 15 న శని,ఆదివారాలలో దత్త జయంతి సందర్భంగా మొదటిరోజు శనివారం ఉదయం 9 గంటలనుండి అంగరంగ వైభవంగా భజనలచే కోలాటం నృత్యాలతో నగర సంకీర్తన, భిక్షాటన కార్యక్రమం పట్టణ పురవీధులలో నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే రెండవ రోజు 15 న ఆదివారం ఉదయం 5 గంటలకు కాగడ హారతి, 6 గంటలకు సాయిబాబా దత్తాత్రేయ స్వామి మూలమూర్తులకు పంచా మృతాలతో అభిషేకం అలంకరణ తో విశేష పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. 10 గంటలకు అనఘా దేవి సామూహిక వ్రతములు పూజారి జానకి రామ



శర్మ గారిచే అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడు ఉందని తెలిపారు. అనంతరం హారతి తదుపరి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం 7 గంటలకు గులాబి, మల్లెపూలతో ప్రత్యేక పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరు గుతు ందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఒరుగంటి నాగేశ్వరరావు, జాయింట్ సెక్ర టరీ ఆకుల రాము, సంఘ నాయకులు ఊరే వెంకయ్య, గోపయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేసి పేదలకు అందించాలి

## సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని సిపిఎం పార్టీ అమరవీరుల స్మారక భవనంలో నెట్టే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని పేర్కొంటున్నారని అందుకోసం నిరుపేద ప్రజలు ఇండ్ల దగ్గరే ఉండి అధికారుల సర్వే కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ సర్వే కోసం




అవసరమైన ఎక్కువ సిబ్బందిని ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు ఇచ్చి వారి సమస్యను పరిష్కరించా లన్నారు. అలాగే 10 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డులు లేనివారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డునే ఆధారం చేసుకొని సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో నూకల. లక్ష్మీ నరసమ్మ, కొప్పుల. నాగమ్మ, షేక్ .ఖాసిం పిన్నపరెడ్డి వెంకట రెడ్డి,మాదూరి నరసింహ చారి, సిద్దిల. వెంకటయ్య తదిత రులు పాల్గొన్నారు

# రెండవ దళిత బంధు నిధులు విడుదల చేయాలి

*నేరేడుచర్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత దళిత బంధు నిదులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు సాధన సమితి నాయకుడు పల్లెపంగ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్ల సమావేశంలోమాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో కొంత మంది దళితులకు దళితబంధు నిధులు అందించిందన్నారు. రెండ విడత లబ్దిదారులు ఎంపిక చేసి నిధుల విడుదల చేసే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో దళితబంధు పథకం ఆగిపోయిందన్నారు. ఈనెల 16న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రెండవ విడత దళిత బంధుపై చర్చించి పథకాన్ని కొనసాగించి నిధులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్



చిట్టిమల్ల సమ్మయ్యల ఆధ్వర్యంలో ఆందోళన చెపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో లకుమళ్ల రవిందర్, నందిపాటి గురవయ్య, ఇంజమూరి రాములు, లంకెపల్లి నాగార్జున, ఇంజమూరి రాజేష్, మిడతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# 239 మంది ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు

*నేరేడుచర్ల, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో నేరేడుచర్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం7239 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని బోడల్ దిన్న గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలో ఇప్పటి వరకు 522 మంది సర్వే పూర్తి అయినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కూడా మీకు కేటాయించిన దరఖాస్తులలో ఉన్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి అర్హులైన వారిని



గుర్తించాలని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసలైన అర్హులను గుర్తించి వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ సర్పంచ్ లు, ఇందిరమ్మఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట రిత్యా చర్యలు

*నేరేడుచర్ల డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోనిప్రధాన వీధుల్లో ట్రాఫిక్ పర్యవేక్షన , వాహనాలనుచేసిన సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ ప్రధాన వీధుల్లో తోపుడు బండ్లు, వీధి వ్యాపారులు రహదారులను ఆక్రమించకుండా ఫుట్ ఫాత్ వ్యాపారాలు చేసుకోవాలని, ఆర్టీసీ బస్సులు, ఆటోలు చూపించిన స్థలంలో నిలపాలన్నారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన సంబంధించిన అన్నీ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి డ్రైవింగ్ చేయాలని, లేదంటే జరిమాన విధించి కోర్టుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# హుజూర్ నగర్ వార్త

# బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*.. హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



హుజూర్నగర్ పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో శుక్రవారం హుజూర్ నగర్ బ్రాహ్మణ సేవా సంఘం 2025 వ నూతన సంవత్సర క్యాలెండర్ ను బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వరరావు ఇతర బ్రాహ్మణ సంఘం నాయకులు ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు సంఘటితంగా ఉండి గాయత్రి బ్రాహ్మణ భవన నిర్మాణానికి అందరు సహకరించడానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ముందుగా కనకదుర్గ అమ్మవారి కి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం క్యాలెండర్లకు పూజ చేసి వారు ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్నుబ దామోదరా చార్యులు, ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి శ్యాంసుందర్, దేవాలయ అర్చకులు నరగిరి నాధుని రంగభట్టరా చార్యులు, బ్రాహ్మణ పెద్దలు బాచి మంచి వెంకటేశ్వర శర్మ, చంద్రశేఖర్ శర్మ, ఎం. వెంకటేశ్వరరావు తదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

# వంట వార్పును విజయవంతం చెయ్యాలి

*గరిడేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*



ఈ నెల 16 17 తేదీలలో కలెక్టర్ కార్యాలయాల ముందు మధ్యాహ్నం భోజన కార్మికుల వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కీ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వం పట్టించ ుకోవడంలేదని దీంతో వారు అనేక సమస్యలు గురి అవుతున్నారని తెలిపారు. ఏజెన్సీలకు కనీసం వేతనం 26 వేల రూపాయిలు ఇవ్వాలని, గ్యాస్ అందించాలని, మెనూ చార్జెస్ పెంచాలని, మాస్కులు, యూనిఫామ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమలో అంజయ్య, లలిత, మంగమ్మ, లక్ష్మి, వీరమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో భజనలు చెస్తున్న భక్తులు

*హుజూర్ నగర్ రూరల్ , డిసెంబరు13, ప్రభాతవార్త*

: మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం గోపూజ ఘనంగా నిర్వహించారు. గోమాత ను పూజిస్తే ముక్కోటి దేవతారాధన చేసిన ఫలం లభిస్తుందని , గ్రహదోషాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు తెలిపారు. గోపూజ అనంతరం భక్తులు భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు, ఈ వో ఎంపీ లక్ష్మణరావు, భక్తులు యరగాని గోపాలం, యరగాని పూర్ణ, భాస్కర్, సంతోష్ కుమార్, అంజయ్య, శ్రీనివాస్, అనసూర్యమ్మ, వెంకాయమ్మ, ఆరేటి లక్ష్మి, ఎలమంచమ్మ, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శుక్రవారం ఊడుగు జ్యోతి-రమేష్‌గౌడ్‌ల కుమారుడు మనోజ్‌కుమార్ జన్మదినం సందర్భంగా, కొండూరు పద్మ-సత్యనారాయణ దంపతుల కుమారుడు భార్గవ్ జన్మదినం సందర్భంగా సుర్వి నరసింహగౌడ్‌లు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహ, ఐతరాజు శ్రీనివాస్, కల్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్,



ఉపాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

మోతె.. డిసెంబర్13 ప్రభాతవార్త..



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని ఎంపీడీవో ఆంజనేయులు అధికారులకు సూచించారు. మండలంలోని మామిళ్ళగూడెం, తుమ్మలపల్లి, హుస్సేనాబాద్ గ్రామాల్లో సర్వేను పరిశీలించి మాట్లాడారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, సతీష్ సౌమ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్యల నిరవాణ కోసం విద్యార్థులకు అవగాహన

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 13 ప్రభాతవార్త

విద్యార్థి దశలోనే మానసిక దృఢత్వాన్ని సాధించి ఎంచుకున్న లక్ష్య సాధన కోసం పాటుపడాలని మండల మెడికల్ ఆఫీసర్ డా॥ప్రీతి స్వరూప్ అన్నారు. సంస్థాన్‌నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడం కోసం ప్రిన్సిపల్ మాతేశ్వరీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక సమస్యల నిరవాణ కోసం తీసుకోవాల్సిన అంశాలపై



విద్యార్థులకు అవగాహన కల్పించారు. టోల్‌ఫ్రీ నెంబర్ 14416 ద్వారా ఎమైనా సమస్యలు ఎంటే నివృతి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ ఇస్తారి, స్టుడెంట్ కౌన్సిలర్స్ మంగ్య నాయక్, మాదవి, ఎన్ఎస్ఎస్ అధికారులు ఉప్పల ముత్యాలు, కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

# మల్కాపురంలో అయ్యప్ప మహాపడిపూజ

చౌటుప్పల్, డిసెంబర్, 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఆకుల ఉప్పలయ్య గురుస్వామి 18వ మెట్టు మహాపడిపూజా కార్యక్రమాన్ని రమణ గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేప శ్యామ్‌సుందర్ ముదిరాజ్ ఉప్పలయ్యగురుస్వామిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్, నెల్లికంటి హరిప్రసాద్, పల్లెకాడు దర్శన్, బుర్ర శివకుమార్‌గౌడ్, దొడి లింగస్వామి, ముదిగొండ మహేష్, మొలిగి మహేందర్‌రెడ్డి, బుర్ర స్వామి, బుర్ర బాలరాజు, పబ్బు వెంకటేశం, నెల్లికంటి శ్రీకాంత్‌లతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోను రాణించాలి

మేళ్లచెరువు డిసెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సిఎం కప్ మండలస్థాయి ఆటల పోటీలు ఉత్సాహభరితంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి, పిడి కొండా ఉపేందర్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. సిఎం కప్ జిల్లా స్థాయి పో టీలకు కబడ్డీ నుంచి 12 మంది బాలికలు, 12 మంది బాలురు, ఖోఖో నుంచి 15 మంది బాలికలు, 15 మంది బాలురు, వాలీబాల్ 12 మంది బాలికలు, 12 మంది బాలురు మొత్తం మీద మండలం నుంచి 78 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 16 నుంచి జరిగే సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా రని అన్నారు.



ఈ కార్యక్రమాల్లో పొనగండ్ల నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిజమైన పేదలను, అర్హులను గుర్తించాలి

- తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు డిసెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి కార్యదర్శుల సమావేశంలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కార క్రమంలో ఇందిరమ్మ ఇండ్లకు నిజమైన పేదలను. అర్హులను గుర్తించాలన్నారు. ఇల్లు లేకు ండా కిరాయి ఇండ్లలో ఉంటూ ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు అవకాశం కల్పించాలని అన్నారు. సర్వేలో అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించాలని కోరారు. దరఖాస్తుదారు నివాసం ఉంటున్న ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించే స్థలం, స్థల పత్రాలు డాక్యుమెంట్లు అన్ని స క్రమంగా ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా వాస్తవమైన పేదలకు న్యాయం



జరిగేవిధంగా లబ్ధిదారులఎంపిక జరగాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, హౌజింగ్ ఏఈ పిచ్చయ్య, ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్,గురవారెడ్డి, సురేష్, నాగే ంద్రబాబు, ఉపేందర్, సునీత, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డి, అబ్దుల్ రహమాన్‌తోపాటు పలు శా ఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్‌పై ఎట్రాసిటి కేసు నమోదు

చౌటుప్పల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డా॥రాజగోపాల్‌పై ఎస్సీ ఎస్టీ, ఎట్రాసిటి కేసు నమోదు అయినట్లు చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు. ఆస్పత్రిలో గైనకాలజిస్టుగా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా వైద్యాధికారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ విధుల పట్ల చిన్నచూపు చూస్తున్నాడని ఈ నెల 5న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా ఈ విషయంపై సూపరిండెంట్ డా॥రాజగోపాల్‌ను చరవాణిలో వివరణ కోరగా తాను ఎవ్వరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని, అసభ్యకరంగా ప్రవర్తించలేదని వివరణ ఇచ్చారు.

# శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 16 నుండి జనవరి 15 (2025)వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు సుప్రభాతం,ప్రాతః కాలార్చన, భక్తుల గోత్రనామాలతో విష్ణు సహస్రనామార్చన, శ్రీగోదాస్తోత్రము, రామానుజ అష్టోత్తరం, నివేదన, తిరుప్పావై సేవాకాలం, మంగళశాసనంతోపాటు తీర్థప్రసాదాలు, మంగళ హారతులు, అలాగే విష్ణు సహస్రనామ పారాయణం, పల్లకీసేవ, మహావిష్ణు, మహాలక్ష్మి, శ్రీరామానుజ అష్టోత్తరములు, సేవాకాలం,ఆరగింపు, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగాలు ఉంటాయని తెలిపారు. అతి పురాతనమైన ఈ దేవాలయంలో జరిగే ధనుర్మాస ఉత్సవాల్లో భక్తులుపెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.నరస్వతి దేవాలయంలో.......పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో డిసెంబర్ 16 నుండి జనవరి 15 (2025)వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు టిటిడి తిరుప్పావై ప్రచారకులు ముదుంబై దామోదరాచార్యులు తెలిపారు. గోదాదేవి భూలోకంలో స్త్రీ శక్తిగా అవతరించి శ్రీకృష్ణుని భర్తగా భావించి ఆయనలో లీనమైన అద్భుత ఘట్టమే మార్గళి వ్రతమని తెలుపుతూ ధనుర్మాస ఉత్సవాల్లో మహిళలందరు కుంకుమ, ఇతర సామాగ్రితో పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కో రారు. ఈ సందర్భంగా ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను భక్తులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయానంద్, ఆలయ అర్చకులు కవులూరి పురుషోత్తమశర్మ, శైలజ, గుడిపాటి అనిల్, రాధిక, గోగుల చంద్రకళ, చిట్యాల భవాని, గుత్తికొండ జానకి, పిల్లలమర్రి రమాదేవి, భారతమ్మ పాల్గొన్నారు.



# శ్రీదుర్గా సన్నిధిన ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు డిసెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి గోదావరి జలాలను అందించి సస్యశ్యామలం చేస్తా

మోటకొండూర్ ప్రభాతవార్త.

ప్రతి గ్రామానికి గోదావరి జలాలను అందించి సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని చెరువులో గోదావరి జలాలతో నిండి అలుగుపోయిస్తూ రైతుల ఆనందోత్సవాలతో జలయజ్ఞం బాగంగా చెరువులో గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా డప్పు చప్పులతో బోనాలతో బాణాసంచా కాల్చి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ గత పాలకులు ప్రాజెక్టులు కట్టినట్లు గోప్పలు చెప్పారు కాని ఎక్కడ కూడ నీటిని వదలలేదని ,తన స్వంత నిధుల 75లక్షలు వెచ్చించి గోలుసు కట్టుకాల్వలు తవ్వించి నీటిని విడుదల చేయించానని తెలిపారు.రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మోటకొండూర్ మండలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డి సి సి



అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి ,వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ,డైరెక్టర్లు ఇల్లందుల మల్లేష్ గౌడ్ ,తండ రంగయ్య, మాజీ జెడ్పిటిసిలు కొంతం మోహన్ రెడ్డి, గంగాపురం మల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ, ఆత్మకూరు ఎం సింగిల్ విండో వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ద రామకృష్ణ ,జన్నె సిద్దులు, చాడ శశిధర్ రెడ్డి, జూకంటి మదు, భూమాండ్ల శ్రీనివాస్, కంకల ఎలేందర్, కొరటికంటి శ్రీధర్ గౌడ్, సంగు శేఖర్ రెడ్డి, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన వెంకటపురం నమిల విద్యార్థులు

రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాజాపేట మండలం దూది వెంకటాపురం నమిల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డిలు వివరాలు చెప్పారు.యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆటోమాటిక్ పోర్టబుల్ డ్రమ్ సిడర్ జిల్లాలోనే ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎన్నికై రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయింది. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఎన్. నర్సింహా చారి, రాగుల రవిందర్ లను, పాల్గొన్న విద్యార్థిని రేఖళి ను, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయిని ఎస్ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు,పలువురు ప్రముఖులు అభినందించారు నెమిల ఉన్నత పాఠశాల నుండి ఇన్నోవేషన్ ఎరువులు లేకుండా కీటకాలను



చంపే ఎలక్ట్రో మెష్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. పంటలను నాశనం చేయడం పురుగు మందులు లేకుండా ఎలక్ట్రో ఇన్సెక్ట్ కిల్లింగ్ మెష్ పంటను నాశనం చేసే కీటకాలను చంపుతుందని, కీటకాలు ఎలక్ట్రో ఇన్సెక్ట్ కిల్లింగ్ మిషన్ లో పడి పంటలకు ఎటువంటి హాని కలిగించకుండా చనిపోతాయని ఎరువులు, డబ్బు, మానవ శక్తిని ఆదా చేస్తాయని 9వ తరగతి విద్యార్థులు ఇంద్రపాల వైష్ణవి తెలిపారు. జిల్లా విద్యా శాఖాధికారి సత్యనారాయణ సర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రథమ బహుమతి(మేమెంటో సన్మాన పత్రం)ను అందుకని అభినందనలు పొందారు.

# మహా గర్జన విజయవంతం చేయాలి

మోతెడిసెంబర్13 ప్రభాతవార్త.

.జనవరి 19న జరగబోయే మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ తెలంగాణ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం మాదిగ బైక్ ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. బైకు ర్యాలీ ద్వారా గ్రామాలలో మాదిగలను చైతన్యపరిచి, ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా . అధ్యక్ష పదిదల రవికుమార్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్



నాయకులు బైరపంగు విజయ్, దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకుజానయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు మొక్కంటి, రాష్ట్ర నాయకులు పెదమర్తి వెంకన్న, నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొలె పోగు స్వామి, మండల అధ్యక్షుడు ఉప్పల వినోద్, మండల నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# అనాధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు దైవ సమానులు
## న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి: మాధవి లత

భువనగిరి రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాయగిరిలోని సహృదయ అనాధ వయోవృద్దుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వయోవృద్దులకు డా.చల్లా జయశ్రీ వైద్య సేవలు అందించగా రెడ్ క్రాస్ సంస్థ ఉచిత మందులను పంపిణి చేసారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత పాల్గొని మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆశ్రమాలద్వారా అనాధలకు, వయో వృద్దులకు సేవలు చేయటం గొప్ప మానవతా దృక్పథం అని, ఆశ్రమాలు నడిపించుటలో వయో వృద్ధుల సంక్షేమ చట్టం నియమావళి, నిబంధనలు ఉంటాయాని అట్టి నిబంధనలు పాటించటం కూడా విధి అని తెలిపారు, ఆశ్రమం నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలను నిర్వాహకులకు తెలిపారు . రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్ మాట్లాడుతూ వయో వృద్ధుల ఆశ్రమం ఒక దేవాలయం అని అబాగ్యులకు సేవలు చేయటం దైవకార్యం అని తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు డా.జి. లక్ష్మి నరసింహా రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ పేదవారికి, నిరాశ్రులకు సేవలు అందించటంలో ముందు ఉంటుందని, ఆశ్రమంలో తరుచు ఇలాంటి వైద్య సేవలు అందించటానికి తమ సంస్థ సహకారం ఉంటుందని తెలిపారు. వయవృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, ప్యానల్ న్యాయవాది రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డా.శేక్.హమీద్ పాశ,సభ్యులు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, జంపాల అంజయ్య,ఎస్పీ ఉపేందర్ రావు,ఎస్పీ స్పందన,మచ్చేందర్,శివ ఆశ్రమం నిర్వాహకులు హకీమ్, వయోవృద్దులు పాల్గొన్నారు.




# జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ బహుమతి పొందిన జాల జాకారియా స్కూల్

రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ( ఇన్స్పైర్ అవార్డు మనాక్ ప్రోగ్రాం లో భాగంగా) రాజపేట సెయింట్ జెకారియస్ హై స్కూల్ జాల విద్యార్థులు జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి దక్కించుకున్నారు. శుక్రవారం ముగింపు సందర్భంగా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ రావు, భువనగిరి ఎమ్మెల్యే నా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అవార్డు తీసుకున్నారు. బ్లైండ్ స్టిక్, హ్యూమన్ స్టిక్ అనే అంశాన్ని ట్రాన్స్పోర్ట్ కమ్యూనికేషన్ అనే ఉప అంశం పై ప్రదర్శించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు చందన రెడ్డి, పాల్గొన్న విద్యార్థినిలు నందు, మెర్సీ, వర్ష, దివ్య ను, పాఠశాల కరస్పాండెంట్ జాన్ గొల్లపల్లి , పాఠశాల డైరెక్టర్ డెక్స్టర్ తిమోతి గొల్లపల్లి ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, విధ్యార్థినీ విధ్యార్థులు తల్లిదండ్రులు ,పలువురు ప్రముఖులు అభినందించారు.

# కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉత్తీర్ణత సాధించాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త



విద్యార్దులు చదువును కష్టంగా భావించకుండా ఇష్టంగా చదివి ఉత్తీర్ణత సాధించి రాణించాలని మోటివేషనల్ స్పీకర్ చిట్టంశెట్టి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్దులకు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడం ఎలా అనే అంశంపై మోటివేషనల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని 10వ తరగతి నుంచే ఆ దిశగా అడుగులు వేయడానికి పట్టుదలతో చదవాలని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ముఖ్యంగా సెల్ ఫోన్, టివి వంటి వాటికి దూరంగా ఉండి మేధావులు జాతీయ నేతల సక్సెస్ స్టోరీలను, అకాడమి పుస్తకాలను చదవాలని విద్యార్దులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.జయవాణిదేవి, ఉపాధ్యాయులు తా తరాజు శ్రీనివాస్, శేషగిరి, జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం వెదజల్లుతున్నా రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

**- విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు చీకూరి లీలావతి**

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని పలు రైస్ మిల్లుల నుంచి వస్తున్న బూడిద నుండి ప్రజలను కాపాడి అలాంటి మిల్లులపై చర్యలు తీసుకోవాలని విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. శు క్రవారం హుజూర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డికి కాలుష్యం వెదజల్లుతున్న రైస్ మిల్లులపై చర్యలు కోరు తూ వినతిపత్రం అందించి ఆమె మాట్లాడుతూ హుజూర్‌నగర్ నుండి గోపాలపురం రహదారిలో ఉన్న రైస్ మిల్లుల వల్ల సమీప ప్రజలు, రహదారి గుండా వెళ్లే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైస్ మిల్లులపై వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ముఖ్యంగా ప్రస్తుత పాలకవర్గం ఈ విషయంలో రైస్ మిల్లులకు మున్సిపాల్టీ తరపు నుంచి నోటీసులిచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కోరారు.

# స్వర్ణగిరి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**భువనగిరి రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని స్వర్ణ గిరి దేవాలయాన్ని శుక్రవారం హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారిని మేళ తాళ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానేపల్లి రామారావు కుటుంబ సభ్యులు ప్రాచీన సంస్క ృతి, వాంగ్మయం ఉట్టిపడేలా అద్భుతమైన



శిల్పకళా నైపుణ్యంతో నిర్మాణం చేపట్టారని, తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధికెక్కుతుందని కొనియాడారు. గవర్నర్ తో పాటు రాష్ట్ర బిజెపి నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,ఎస్సీ సెల్ అధ్యక్షులు వేముల అశోక్, జిల్లా జనరల్ సెక్రటరీ చందా మహేందర్ గుప్త,మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్ తదితరులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ;ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి డిసెంబర్ 13 ప్రభాతవార్త:**
పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తో కలసి లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. లబ్ధిదా రులకు ప్రాధాన్యతా పరంగా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.పట్టణాలు , గ్రామాల, వార్డులలో గ్రామ సభలు కూడా నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు.నేడు అన్ని సంక్షేమ వసతి గృహాలలో నూతన డైట్ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో జరుపుకో వాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ , కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే అధికారులు విజయవ ంతంగా నిర్వహించారని, అదే స్ఫూర్తితో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బ ందీగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిర్ణీత గడువులోగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం ఎన్యుమరేటర్లను నియమించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ ఈఐఈ , నాగేశ్వ రరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ శ్రీరాములు, మండల తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి భువనగిరి ఎమ్మెల్యే: కుంభం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయుచున్న విధానాన్ని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించి సర్వే వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సర్వే చేస్తున్న అధికారులకు ప్రజలందరూ సహకరించాలని, తమ నివాసాల వద్ద అందుబాటులో ఉండాలని తమకు సంబందించిన ఖాళీ ప్లాటు, రేకుల ఇల్లు, గుడిసె ఉన్నవారు అందరూ కూడా తమ తమ స్థలాలు తమ ఇంటికి వచ్చు అధికారులకు తమ గృహ నిర్మాణం చేయదలచిన స్థలమును చూపుంచి ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం వారు ఇస్తున్న రూ.5 లక్షలు లబ్ధిపొంది ఇందిరమ్మ పథకం కింద గృహ నిర్మాణం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గంగాధర్ , మున్సిపల్ కమిషనర్ పి. రామాంజులరెడ్డి , వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వెహికల్ అండర్ పాసెస్ లను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ చామ

**భువనగిరి డిసెంబరు 13 ప్రభాతవార్త :**
అత్యంత వాహనాల రద్దీ కలిగిన ప్రదేశాల్లో వెహికల్ అండర్ పాసెస్ ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారితో కలిసి ఢిల్లీలో కేంద్ర రోడ్లు, రవాణా జాతీయ రహదారుల మంత్రి శ్ నితిన్ గడ్కరిని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు కావలసిన వెహికల్ అండర్ పాసెస్ ల పై కేంద్ర మంత్రి తో ప్రత్యేకంగా చర్చించారు . ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రధానంగాభువనగిరి లోక్ సభ నియోజకవర్గం పరిధిలో దేశంలోనే అత్యంత వాహనాల రద్దీ కలిగిన హైదరాబాద్ విజయవాడ హైవే పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ జామ్ అయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ చామల కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోయారు.భువనగిరి లోక్సభనియో జకవర్గం ,చౌటు ప్పల్ మం డ్నలలోని ప్రజలు ట్రాఫిక్ కారణంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రయాణ సమయాన్ని కోల్పోతున్నారని కేంద్ర మంత్రి కి ఎంపీ వివరించారు. హైదరాబాద్ విజయవాడ హైవే చౌటుప్పల్ మండలం లోని మల్కాపురం గ్రామం వద్ద, హైదరాబాద్ విజయవాడ హైవే చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ గ్రామం వద్ద ,హైదరాబాద్ విజయవాడ హైవే చౌటుప్పల్ మండలం లోని ఎల్లగిరి గ్రామం వద్ద,హైదరాబాద్ విజయవాడ హైవే చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామం వద్ద ,హైదరాబాద్ విజయవాడ హైవే చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం వద్ద,హైదరాబాద్ వరంగల్ హైవే బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం వద్ద ,హైదరాబాద్ వరంగల్ హైవే బీబీనగర్ లోని ఎయిమ్స్ వద్ద , హైదరాబాద్ వరంగల్ హైవే బీబీనగర్ టౌన్ లో ,హైదరాబాద్ వరంగల్ హైవే భువనగిరి మండలం అనంతారం గ్రామం వద్ద, హైద రాబాద్ వరంగల్ హైవే సింగన్న గూడెం చౌరస్తా వద్ద , హైదరాబాద్ వరంగల్ హైవే భువనగిరి టౌన్ పరిధిలోని రామకృష్ణ పూర్ క్రాస్ వద్ద వెహికల్ అండర్ పాసెస్ ని వీలైనంత త్వరగా మంజూరు చేసి నిర్మించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీసుకపోవడంతో కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించడం తోపాటు అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364